జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ   శనివారం 6 జూన్ 2026   సంపుటి : 01   సంచిక : 161   పేజీలు : 12   వెల : 4/-   PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం

### ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో

# మనదే అగ్రస్థానం




- దేశంలోని రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం ఏపీ నుంచే
- రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం
- పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి
- 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్' వర్క్‌షాప్‌లో సీఎం

**అమరావతి**

సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పతుల నాణ్యత పెంచుతామన్నారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొన్నారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ఆక్వా ఉత్పత్తుల - మిగతా 3లో



### మరో మైలురాయికి చేరుకున్న

# విశాఖ పోర్ట్

- ఎల్-2 గ్రీన్ పోర్ట్ గుర్తింపు
- ఎల్-2 గ్రీన్ పోర్ట్' గుర్తింపును సాధించిన విశాఖపట్నం పోర్ట్
- ర్యావరణ అనుకూల సాంకేతికతలను ప్రోత్సహించడంలో ఉత్తమ పనితీరు -100% హరిత శక్తిని వినియోగిస్తూ పూర్తిగా సౌరశక్తితో పనిచేస్తున్న ప్రధాన భారతీయ ఓడరేవులో అగ్రస్థానం

**అమరావతి**

పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న విశాఖప ట్నం పోర్ట్ అథారిటీ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రతిష్టాత్మక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఈఎస్జీ అండ్ సర్క్యులారిటీ' సంస్థ నుంచి విశాఖ 'ఎల్-2 గ్రీన్ పోర్ట్' గుర్తింపును సొంతం చేసుకుంది. కేవలం వ్యాపార లావాదేవీలకే పరిమితం - మిగతా 3లో



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

### లాసెట్‌లో మావోయిస్టు

## మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు






## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

**హైదరాబాద్**

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా - మిగతా 3లో



### పారిశ్రామిక వ్యర్థాలతో

## రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్‌ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

### వెరిఫికేషన్ కాల్ లెటర్ వస్తే

## జాబ్ వచ్చినట్లు కాదు



- అధికారుల క్లారిటీ
- డీఎస్సీ నియామకాలపై వస్తున్న అవాస్తవాలను ఖండించిన జీఏడీ, విద్యా శాఖ ఉన్నతాధికారులు
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలుపై పూర్తి స్పష్టత
- సుప్రీంకోర్టు తీర్పు, జీవో 77 మేరకే ఎంపిక ప్రక్రియ

**అమరావతి**

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్‌పై వస్తున్న వదంతులను ప్రభుత్వం ఖండించింది. ఈ నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జీఏడీ, విద్యా శాఖ, క్రీడా శాఖల ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. నిబంధనల విషయంలో ఎక్కడా ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని స్పష్టం చేశారు. - మిగతా 3లో

# "దోమ పుట్టకూడదు - పెరగకూడదు - కుట్టకూడదు"

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్** లిసి.కె. దిన్నె (పాత పబ్బాపురం) మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా సి.కె. దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాత పబ్బాపురం గ్రామంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.

**ముఖ్యాంశాలు:**

**డాక్టర్ రాఘవేంద్ర, పి హెచ్ సి వైద్యాధికారి:**
వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత రక్తపరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందాలి.

**హెల్త్ సూపర్‌వైజర్ జనార్ధన్ - త్రిసూత్రాలు:**
**దోమ పుట్టకూడదు:** ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలి. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి.
**దోమ పెరగకూడదు:**
నిల్వ నీటిపై మూతలు ఉంచడం, గంబూసియా చేపలను వదలడం, యాంటీ-లార్వా పిచికారీతో లార్వాలను నశింపజేయాలి.
**దోమ కుట్టకూడదు:**
రాత్రి వేళల్లో దోమతెరలు ఎల్ ఎల్ ఐ ఎన్ వాడాలి, కిటికీలకు నెట్లు అమర్చుకోవాలి.
**పాల్గొన్నవారు:**



పి హెచ్ సి సూపర్‌వైజర్ గంగులమ్మ, ఎంపిహెచ్ఏ ఎండఎఫ్ బ్రహ్మయ్య, హుసేనమ్మ, సుజాత, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు. సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు.

# మంత్రి నిమ్మల ఆశయం.. నాయకులకు శిరోధార్యం..!

**మంత్రి మంచి బాటకు... నాయకులు అడుగులు**
**35 రోజులుగా నిర్విరామంగా మజ్జిగ పంపిణీ**
**వద్దిపర్లో మజ్జిగ పంపిణీ చేసిన నాయకులు**

**పోడూరు, ( ప్రజాజ్యోతి ), - జూన్ -05 :** రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, పాలకొల్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నియోజకవర్గ ప్రజల పాలిటి ఉపకారి. ఆయన ఆదేశం ముందు చూపు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా ప్రయోజనానికి బాటగా మారుతోంది. ఆయన ఆదేశం నాయకులు కార్యకర్తలకు శిరోధార్యం. గతం నుంచి ఉపాధి హామీ శ్రామికులు బాగోగులే లక్ష్యంగా మండువేసవిలో ఎండ తీవ్రతకు ఉపశమనం పొందేలా దాహార్తిని తీర్చాలన్న మంత్రి నిమ్మల రామానాయుడు తపన సంకల్పంగా మారింది. అందుకే ఆయన నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో ఊరూరా మజ్జిగ పంపిణీ 35 రోజులుగా కొనసాగిస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కార్మికులకు ఇది పెద్ద ఊరటనిస్తోంది. ప్రతి రోజూ శ్రామికులకు చల్లటి మజ్జిగ అందజేస్తూ టీడీపీ నాయకులు సేవా భావాన్ని చాటుతున్నారు. దాతల సహకారం ఈ కార్యక్రమానికి బలంగా నిలుస్తోంది. గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు ఇస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యతను చాటుతున్నారు. మజ్జిగ అందజేయడం వల్ల శ్రామికులకు తక్షణ ఉపశమనం లభిస్తోంది. వేడిమి నుంచి కొంత ఉపశాంతి పొందుతున్నారు. దీంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు పట్ల శ్రామికులు కృతజ్ఞతలు తెలి పారు. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం అభినందనీయమని పేర్కొంటున్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలు స్తోంది. సేవా కార్యక్రమాల ద్వా రా ప్రజల మన్ననలు పొం దుతున్న మంత్రి నిమ్మల నాయ కత్వం మరోసారి రుజు వవుతోంది. పోడూరు మం డలం వద్దిపర్రు, రావి పాడు, అప్పనచెరువు పెనుమదం, జిన్నూరు, వేడంగి, మట్ట పర్రు, కొమ్ముచిక్కాల గ్రామాల్లో ఈ మజ్జిగ పంపిణీ నిర్విరామంగా సాగుతోంది. శుక్రవారం వద్దిపర్రులో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, మాజీ సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, కడిమి రాంబాబు, వడ్లపాటి రంగా తదితరులు పంపిణీ చేశారు



# అస్తమించని మేధా సూర్యుడు అంబేద్కర్

**--- సిరాలదొడ్డి గ్రామంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ**
**--- హక్కుల కోసం దళిత, గిరిజనులు సింహాలై గర్జించాలి:దళిత సంఘాలు పిలుపు**

**ఎమ్మిగనూరు జూన్ 05(ప్రజా జ్యోతి ):** చదువునే ఆయుధంగా మలుచుకొని 16 డిగ్రీలు సాధించి, వేల పుస్తకాలను అధ్యయనం చేసి ప్రపంచ జ్ఞానానికి దిక్సూచిగా మారి నేటికి భారత ప్రజల హృదయాలలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారు అస్తమించని మేధా సూర్యుడుగా వెలుగొందుతు న్నారని కెవిపియస్ జిల్లా అధ్యక్షులు సప్పోగు దేవ సహాయం, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ లు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం,సిరాల దొడ్డి గ్రామంలో దళితులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ దళితులు దళిత సంఘాల నేతలను గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దళిత,బహుజనుల ఐక్యతను చాటారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గజమాలలతో పూలమాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు. ఆనంతరం గ్రామ దళితులు ఏర్పాటు చేసిన సభలో పలువురు దళిత నేతలు ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించి, భారతదేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలకు పునాదులు వేయడమే కాకుండా ప్రాథమిక హక్కుల ద్వారా జీవించే హక్కు కల్పించిన గొప్ప మానవతా వాది అంబేద్కర్ అని కొనియాడారు. మేకలుగా ఉన్నంత కాలం బలిస్తూనే... ఉంటారని డా.బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తితో హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సింహాలై గర్జించాలని కోరారు. నేడు పాలకులు సుప్రీంకోర్టు తీర్పు ద్వారా క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా రద్దు అని తీర్పును ఇప్పించడం వెనుక మతవాదుల, మనువాదుల కుట్ర దాగి ఉందని ఆవేదన చెందారు. దళితులు మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష పోలేదని, ఆకలి, అవమానాలు, అసమానతలతో, అంతరాలతో. నలిగిపోతున్నారని మండి పడ్డారు. దళితుల మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలో ప్రముఖ కళాకారులు కత్తి రంగన్న, గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్,ఆంధ్రప్రదేశ్ బేడ,బుడగ జంగం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్ళి మహదేవ్ మాదిగ, ఉపాధ్యాయులు కనకవీడు భాస్కర్, అంపయ్య, యం.ఏ.ఓ. బనవాసి వినోద్, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల రాజా రమేష్, సుమాల రాజు, కోటేకల్ చిన్నప్ప, సీనియర్ దళిత నాయకులు గుడికల్ స్వామిదాస్, అల్వాల నాగరాజు, ముగతి నరసన్న, సిరాల దొడ్డి గ్రామ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటి సభ్యులు లక్ష్మన్న, గోపాల్,మారెన్న రాముడు,రాజశేఖర్, యోహాను తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కోతలతో రైతులు రోడ్డు పై బైఠాయింపు



**కంబదూరు జూన్ 5:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని మంద కుర్లపల్లి, కుర్లపల్లి, గ్రామాల రైతులు విద్యుత్ కోతల సమ స్యలపై శుక్రవారం కదిరిదేవరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై రైతులు నిరసన చేపట్టడంతో వాహనాల రాకపోకలు కొంతసేపు స్తంభించాయి టమోటా, కర్బూజా, తదితర పంటలు సాగు చేస్తున్నప్పటికీ గత రెండు వారాలుగా సమయానికి విద్యుత్ సరఫరా లేక పంటలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లకు సరిపడా కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. పాత విద్యుత్ లైన్లు , వైర్ల కారణంగానే సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని వారు అధికారులను కోరారు. అనంతరం పోలీసులు, విద్యుత్ అధికారులు రైతులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు..

## కళ్యాణదుర్గం పట్టణ శివారులో గంజాయి ముఠా అరెస్ట్...



**కళ్యాణదుర్గం రిపోర్టర్ జూన్ 5( ప్రజా జ్యోతి)** అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో రాబడిన సమాచారం మేరకు కళ్యాణదుర్గం పట్టణ సీఐ హరినాథ్ తన సిబ్బందితో పాటు కళ్యాణదుర్గం పట్టణ శివారులో కంబదూరు రోడ్డు లో గల స్పైస్ అవెన్యూ రెస్టారెంట్ దగ్గర గంజాయి విక్రయిస్తున్న కర్ణాటక రాష్ట్రం వై ఎన్ హెచ్ కోటకు చెందిన ఎరుకల అన్వేష్, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి పేరు. వై. ముద్దప్ప, ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీ కళ్యాణ దుర్గం టౌన్ నందు నివాసం ఉంటున్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని దగ్గర గల 450 గ్రాముల గంజాయిని రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి అరెస్టు చేసి కోర్టుకు పంపడమైనది. ఈ సందర్భంగా ఎవరైనా గంజాయి అమ్మిన ,సేవించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం- కె రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు జూన్ 05 (ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వం, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం , బనవాసిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం జూన్ 1 నుండి 30 వరకు కొనసాగుతూ రైతుల్లో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షలు, సాయిల్ హెల్త్ కార్డుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం మరియు నీటి సంరక్షణపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట ఎరువుల సాగు, పంట అవశేషాల నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్యంపై శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, వ్యవసాయ భూమి యొక్క సారవంతతను కాపాడుకోవడం నేటి రైతుల ప్రధాన బాధ్యత. అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటోంది. రైతులు తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించుకొని, సిఫార్సు చేసిన మోతాదుల్లోనే ఎరువులను వాడాలి. సేంద్రియ పదార్థాల వినియోగం, పచ్చిరొట్ట ఎరువులు, పంటల మార్పిడి మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆరోగ్యకరమైన నేలే అధిక దిగుబడులకు, రైతుల ఆదాయ వృద్ధికి మరియు భవిష్యత్ తరాలకు స్థిరమైన వ్యవసాయానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే వి కె శాస్త్రవేత్తలు, రైతులు మరియు గ్రామీణ యువత పాల్గొన్నారు.

## చిన్నారుల అభివృద్ధి గుర్తింపులో అంగన్‌వాడీ సిబ్బంది పాత్ర కీలకం



**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల్లో అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని వైద్య నిపుణులు సూచించారు. వెస్ట్ బాపట్ల ధరివాది కొత్తపాలెం మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం కృత్రిమ మేధస్సు ఆధారిత బాల్యాభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం మండల స్థాయిలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ వెదుళ్లపల్లి చిన్నారుల్లో కనిపించే నాలుగు ప్రధాన అభివృద్ధి సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆటిజం, అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) వంటి పరిస్థితులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా పిల్లలకు మెరుగైన సేవలు అందించవచ్చని వివరించారు. శిక్షణలో భాగంగా పర్యవేక్షకులు తొలి వెయ్యి రోజుల సంరక్షణ, బాల్య దశ అభివృద్ధి, నవచేతన మొబైల్ యాప్ వినియోగం, స్క్రీనింగ్ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదల, ప్రవర్తన, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి నమోదు చేసే విధానాలను వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మీపార్వతి, సూపర్వైజర్లు ఎన్. పద్మావతి, త్రివేణి, శశిదేవి పాల్గొన్నారు. మండలంలోని 82 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో పాల్గొని బాల్యాభివృద్ధి గుర్తింపు, పర్యవేక్షణ అంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

## మొక్కలు నాటడం మనందరి బాధ్యతగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- టిడిపి నాయకులు దేశాయ్ మాధవరావు**



**నందవరం జూన్ 05(ప్రజా జ్యోతి):** భవిష్యత్ తరాల మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నాయకులు దేశాయ్ మాధవరావ్ తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావ రణం అందించేం దుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని టిడిపి నాయకులు,అధికారులు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందవరం కేజీబీవీలో ఇన్చార్జి పద్మాలత,రంగమ్మ,విద్యా కమిటీ చైర్మన్ భీమన్న ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం ఏపీవో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్,జిల్లా మాజీ వైస్ చైర్మన్ పుష్ప వతి,టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలి పాల్గొన్నారు. స్కూలు ఆవరణలో ఉపాధ్యాయులు,అధికారులు,నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడారు. చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు క్యాన్సర్, షుగర్ వ్యాధుల బారినపడి మందులపై ఆధారపడుతున్నారని, కాలుష్యం పెరగకుండా చెట్లు నాటాలన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటి ప్లాస్టిక్‌ను దైనందిన జీవితం నుంచి దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ టీం గురు రాజ్,స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది,ఈసీ శ్రీనివాసులు, పిడిఓ శ్రీనివాసులు, టిడిపి నాయకులు భీమశేఖర్,టి ఏ శివ,ఫీల్డ్ అసిస్టెంట్ శివ, రాజు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**
**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా**
**పురుషోత్తపట్నంలో గ్రామసభ నిర్వహణ**
**మొక్కల సంరక్షణ, జల పరిరక్షణపై అవగాహన**

**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం అంటే మనల్ని మనమే కాపాడుకోవడమేనని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కేవలం ప్రభుత్వాలే కాకుండా ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం, అటవీ నరికివేతను నివారించడం, నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భూమిని రక్షించవచ్చని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం, తడి-పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, జల వనరులను పరిరక్షించడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత వాతావరణం, స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీటిని అందించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య, పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 20 రోజులుగా గుక్కెడు నీటి కోసం గోస.. పట్టించుకోని అధికారులు!

**చెడిపోయిన తాగునీటి బోరింగ్‌తో నందిగామపాడు గ్రామస్తుల అవస్థలు**
**ఒకే బోరింగ్‌పై గ్రామస్తుల ఆధారం**
**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**
**తక్షణ మరమ్మతులు చేయాలని గ్రామస్తుల డిమాండ్**

**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజల తాగునీటి కష్టాలు మాత్రం తీరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. "ఇంటింటికీ తాగునీరు" అంటూ ప్రచారం చేస్తున్న అధికారుల మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఎటపాక మండలంలోని నందిగామపాడు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చిన్న పాఠశాల సమీపంలో ఉన్న తాగునీటి బోరింగ్ గత 20 రోజులుగా చెడిపోయి నిరుపయోగంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఒకే బోరింగ్‌పై రెండు గ్రామస్తుల ఆధారం**

నందిగామ, నందిగామపాడు గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు ఈ బోరింగ్ నీటిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. సురక్షితమైన తాగునీరు అందించే ఈ బోరింగ్ వద్దకు ప్రతిరోజూ రెండు గ్రామాల ప్రజలు వచ్చి నీటిని తీసుకెళ్తుంటారు. అయితే బోరింగ్ చెడిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండల్లో మంచి నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

బోరింగ్ పాడై దాదాపు మూడు వారాలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రజల మౌలిక అవసరమైన తాగునీటి సమస్యను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నందిగామపాడు పాఠశాల సమీపంలోని బోరింగ్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# కూనవరం రేంజ్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**అటవీ శాఖ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీ, మొక్కల నాటే కార్యక్రమం**
**జూన్ 15 వరకు లక్ష్యంగా విత్తన బంతుల సేకరణ**

**కూనవరం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంలో భాగంగా కూనవరం అటవీ రేంజ్ పరిధిలోని మురుమూరు గ్రామంలో శుక్రవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన నేపథ్యంలో, కూనవరం రేంజ్‌లో ఉదయం 6 గంటలకు అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు, గ్రామస్థుల సహకారంతో విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాయం నాగమణి, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఉసిరి, చింత, గానుగ, నల్లమద్ది, తెల్లమద్ది, యోగిసా తదితర అటవీ వృక్షాల విత్తనాలను సేకరించి మట్టితో కలిపి విత్తన బంతులుగా తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 15 వరకు కొనసాగించి, వర్షాకాలం ప్రారంభంలో అటవీ ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాల్లో వాటిని వెదజల్లనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మురుమూరు గ్రామ పరిధిలోని చల్లకల్ల చెరువు గట్లపై మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ పాయం నాగమణి, వార్డు సభ్యులు, అటవీ శాఖ సిబ్బంది, గ్రామస్థులు కలిసి వెదురు, ఉసిరి తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విత్తన బంతుల తయారీ, మొక్కల నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, నేల-జల వనరుల సంరక్షణకు తోడ్పాటు అందుతుందని తెలిపారు. అలాగే ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని "హరితాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కె. రాఘవరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె.రాజారావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శివ ప్రసన్నతో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి

**కూనవరంలో ఘనంగా 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం'**
**సీఎం చంద్రబాబు ఆదేశాలతో మొక్కలు నాటిన గ్రామస్తులు**

**కూనవరం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూనవరం గ్రామంలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. "భూమి మన ఇల్లు -- ప్రకృతి మన జీవనాధారం" అనే సందేశంతో గ్రామ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి మాట్లాడుతూ, ప్రకృతిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సహజ వనరులను కాపాడుకోవడం, గాలి, నీరు, నేల కాలుష్యానికి గురికాకుండా చూడడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం, వనరులను పొదుపుగా వినియోగించడం, కాలుష్య నివారణకు సహకరించడం ద్వారా పర్యావరణాన్ని సంరక్షించవచ్చని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు, బస్‌స్టాప్‌లు తదితర ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా ఆక్సిజన్ స్థాయిలు పెరిగి, పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని వివరించారు. కూనవరం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువత పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. "ఒక్కొక్కరం ఒక మొక్క నాటితే భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించగలుగుతాం" అని వారు పేర్కొన్నారు.



# ఎటపాక వైటీసీలో ఉచిత శిక్షణ.. గ్రామీణ యువతకు సువర్ణావకాశం

**ఉచిత భోజనం, వసతితో పాటు స్కాలర్‌షిప్ సదుపాయం**
**90 రోజులపాటు పూర్తి ఉచిత శిక్షణ**
**అర్హులైన వారికి ఉద్యోగావకాశాల కల్పన**
**సెంటర్ మేనేజర్ జి. రవితేజ వెల్లడి**

**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సెంటర్ మేనేజర్ జి. రవితేజ తెలిపారు. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయు క్తంగా అమలు చేస్తున్న డీడీయూ-జీకేవై పథకం కింద, సీడాప్ ఆధ్వర్యంలో బీఎంజీఎస్ సంస్థ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య్ర కమంలో ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేషన్ మరియు కంప్యూటర్ కోర్సులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. శిక్షణ కాలపరిమితి 90 రోజులు (మూడు నెలలు) కాగా, ఈ కాలంలో అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పించడంతో పాటు, అర్హులైన వారికి స్కాలర్‌షిప్ కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలు, నమోదు కోసం 9182805102, 6304937923 నంబర్లను సంప్రదించాలని సూచించారు.




# డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 5 రిపోర్టర్ కే శ్రీనివాసులు

**వ్యవసాయ శాఖ డోన్‌రైతులకు ముఖ్య సూచన**

నంద్యాల జిల్లా డోన్ మండలంలో అగ్రికల్చర్ ఎం ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఎం సునీత ఏడిఏ మాట్లాడుతూ రైతులకు 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్ నుండి రైతులకు ఎరువులను ↑హూ×మీ 2.0 యాప్ ద్వారా అందించడం జరుగుతుంది. ఇట్టి యాప్ కోసం రైతులు మొదటిగా రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్దకు వెళ్లి తమ పేరును, తమ భూమి వివరములను, సరిపోల్చుకొని ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారో.. వివరాలను ముందుగానే తెలుపగలరు. లేనిచో రైతులకు ఈ సీజన్ నుండి ఎరువులు పొందుకొనే అవకాశం ఉండదు. రైతులు ఎరువులను రైతు సేవ కేంద్రంలో కొనుగోలు చేయాలన్న, ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేయాలన్న కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది జాబితాలో తమ పేరు ఉంటేనే ఎరువులు లభించే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులందరూ మీ గ్రామములలో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బందిని వ్యవసాయ/ఉద్యాన సహాయకులను వెంటనే సంప్రదించవలసినదిగా కోరడమైనది.



# చాగలమర్రిలో భారీ వర్షం

**వర్షపు నీటితో ప్రధాన వీధులు ........**

**వర్షపు నీటితో ప్రధాన రోడ్లు**





**చాగలమర్రి , జూన్ 5 (ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి ప్రధాన రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిండి ప్రవహిస్తున్నాయి. ఉన్న పాటన ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వర్షం రావడంతో ప్రజలు తడిసి ముద్దయ్యారు. అత్యధిక ఉష్ణోగ్రత తో అల్లాడుతున్న జనం వర్షంతో భూమి చల్లబడి వాతావరణం లో మార్పు వచ్చింది. కొంతమంది రైతులు రహదారులలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యాయి. వర్షం రాకతో ఒకవైపు చల్లబడి ఉండగా, మరో వైపు రైతులు ఇబ్బంది పడ్డారు. వర్షంతో తడిసిన ధాన్యం రంగు మారుతుందనే భయాందోళనలో రైతులు ఉన్నారు.

# బాల్య వికాస మూల్యాంకణాలపై శిక్షణ..

**మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ......**



**చాగలమర్రి , జూన్ 5 (ప్రజా జ్యోతి న్యూస్) ;** బాల్య వికాస స్క్రీనింగులు, ఉపయోగించే కీలకమైన మూల్యాంకణాలపై అంగన్వాడి టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల తొలి దశలోనే పర్యవేక్షించడానికి, స్థానిక ఆరోగ్య మహిళా అభివృద్ధి సంబంధిత సమస్యలు, వైకల్యాలను ముందుగానే గుర్తించేందుకు అంగన్వాడి టీచర్లు తెలియ చేయాల్సిన అంశాలను స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు ప్రత్యూష, డాక్టర్ అంజలి శిక్షణ ఇస్తారన్నారు. పిల్లల అభ్యాసం మాట కదలికలు, ప్రవర్తనను పర్యవేక్షించే సర్వేలు, సాధారణంగా పుట్టినప్పటి నుండి పిల్లలపై దృష్టి ఉంచే విధానాలను తెలియజేస్తారన్నారు. స్థూల సూక్ష్మ చలన నైపుణ్యాలు, మెదడు యొక్క అనుకూలతను గరిష్ట స్థాయికి పెరిగేందుకు టీచర్లు గుర్తించే విధానాలను తెలియజేస్తారన్నారు. సంరక్షకులు శిశు వైద్యులు పిల్లల రోజువారి ప్రవర్తనను పర్యవేక్షించే విధానాలను శిక్షణలో తెలియజేస్తారని ఆమె తెలిపారు. ఈ శిక్షణకు అంగన్వాడి టీచర్లు హాజరవుతున్నట్లు తెలిపారు.

# డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 5 రిపోర్టర్ కే శ్రీనివాసులు

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం,**



నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందుప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు మోటార్ వాహనాలకు బదులుగా సైకిళ్లు, ఈ–సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డోన్ పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు సాధ్యమైనంత వరకు చిన్న చిన్న ప్రయాణాలకు సైకిళ్లను వినియోగించాలని సూచించారు. సైకిళ్ల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఇంధన పొదుపు కూడా సాధ్యమవుతుందని భావితరాలకుఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనిచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులుకోట్ల రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట నాయన పల్లె శీను, లక్ష్మి రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, శేస్మని గౌడు,అలేబాదు తాండ పరమేశు ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎటపాక సీఆర్పీఎఫ్ 212 బెటాలియన్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**150 మొక్కలు నాటిన అధికారులు, జవాన్లు**

**పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి సైనికుడి బాధ్యతే**

**కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ**

**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎటపాకలోని సీఆర్పీఎఫ్ 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్ నుంచి అందిన ఆదేశాల మేరకు బెటాలియన్ పరిధిలోని అన్ని యూనిట్లతో పాటు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, జవాన్లు ఉత్సాహంగా పాల్గొని వేప, రావి, మామిడి, జామ తదితర నీడనిచ్చే మరియు ఫలవృక్షాలకు చెందిన సుమారు 150 మొక్కలను నాటారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను సంబంధిత సిబ్బందికి అప్పగించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, దేశ అంతర్గత భద్రతను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రతి సీఆర్పీఎఫ్ సిబ్బంది తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూక్షయం వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే మొక్కల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన, సుస్థిరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటి భూమిని పచ్చదనంతో నింపాలని సీఆర్పీఎఫ్ 212 బెటాలియన్ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమిత్ సెహగల్ (సీఎంఓ–









ఎస్‌జీ/కమాండెంట్ మెడికల్), దినేష్ కుమార్ (సెకండ్ కమాండెంట్), గౌరవ్ శర్మ (డిప్యూటీ కమాండెంట్), రాకేష్ లాంబా (అసిస్టెంట్ కమాండెంట్)తో పాటు పలువురు అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.

# డోన్ (ప్రజా జ్యోతి)జూన్ 5, రిపోర్టర్ కె,శ్రీనివాసులు

పెరిగిన పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్,ఎరువుల ధరలపై 9న CPI రాస్తారోకో నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో CPI జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డోన్ సిపిఐ ఆఫీసు నందు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజల నెత్తిన పెట్రోల్,డీజిల్, వంటగ్యాసు ధరలను భారీగా పెంచి వేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే కాలంలో ఈ ధరల పెరుగుదల వలన అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు,సరుకుల ధరలు మరింత భారీగా పెరిగే అవకాశం ఉన్నాయని వెంటనే పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 9వ తేదీ నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందని, ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని మన దేశంలో చమురు, నిల్వలు తగ్గిపోయాయని అందువల్లనే పెంచాల్సి వస్తుందని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రకాలుగా ప్రజలు సంయమనం పాటించాలని పొదుపు పాటించాలని చెప్పడం చాలా సిగ్గుచేటని, ఎందుకంటే రష్యా ఎలాంటి ధర పెంచకుండా భారతదేశానికి సప్లై చేస్తామని చెప్తుంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు లకు తలోగ్గి రష్యా, ఇరాన్ ల నుండి ఆయిల్ ను కొనక పోవడం వలన దేశంలో ఆయిల్ కొరత ఏర్పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజల పైన దాదాపు పది రూపాయలకు పైగా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచడం జరిగిందని, అదేవిధంగా వంటగ్యాస్ ధరలను 100% ఉన్న ధరలను 200% పైగా పెంచి ప్రజల పైన పెద్ద




ఎత్తున భారాలు వేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణను చేపట్టడం లేదని అదుపు చేయాలనే ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని ముఖ్యంగా అమెరికాలో అదానీ కేసులను మాఫీ చేసేంతవరకు ఏమాత్రం ధరలను పెంచకుండా మాఫీ చేసిన మరుసటి రోజు నుండే ప్రజల పైన ధరల పిడుగు ను వేయడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం కేవలం అంబానీ అదాని ల కోసమే పాలన సాగిస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు అంబానీ, ఆదానీలు బాగుండాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని ఇప్పటికైనా ప్రజలకు అవసరమైన సంక్షేమ చర్యలను చేపట్టాలని లేకుంటే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. అదేవిధంగా రైతుల పైన పిడుగు లాంటి వార్తను వేసిందని ముఖ్యంగా ఎరువుల ధరలు రెట్టింపు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఇప్పటికే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక వేసిన పంటలను నష్టం నష్టాలలో అమ్ముకుని పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వము రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఈ సమస్యల పైన ఈనెల 9 వ తేదీన డోన్ నియోజకవర్గ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు పాల్గొన్నారు,

# అమ్మ పేరుతో మొక్క.. ప్రకృతికి అంకితం!

**ప్రధాని మోదీ పిలుపుతో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటిన నాయకులు**

**భీమవరం, పెద్దార్కూరులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**పచ్చదనమే భవిష్యత్ తరాలకు గొప్ప కానుక: బీజేపీ నాయకులు**

**కరక పవన్ కుమార్, నోముల రామారావు**

**కూనవరం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కూనవరం మండలంలోని భీమవరం, పెద్దార్కూరు గ్రామాల్లో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పోలవరం జిల్లా కూనవరం మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్, సీనియర్ నాయకుడు నోముల రామారావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాయం వెంకయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు “అమ్మ పేరుతో ఒక మొక్క” కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చదనాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొక్కలు మానవ జీవనానికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించడమే కాకుండా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంర క్షించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని వివరిం చారు. అమ్మ ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటి వాటిని పెంచడం గర్వకా రణమని బీజేపీ నాయ కులు అన్నారు. ఈ కార్య క్రమం లో మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి, పాయం వెంక న్నబాబు, ప్రధాన కార్య దర్శి మినప శ్రీను, కార్యదర్శి బీవీఎస్ నారా యణ, గీద శ్రీనివా సరావు, చిచ్చడి నారా యణ, పూణేం సురేష్, మినప రమేష్, మినప వినోద్, పా యం సుంద రయ్య, పూణేం భద్రమ్మ, చిచ్చాడు దుర్గ, మోసం సుబ్బలక్ష్మి, పాయం విజయ లక్ష్మి, తుర్రం రాజ్య లక్ష్మి, చిచ్చడి ప్రసాద్, గ్రామ పటేల్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి**
**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా**
**నల్లగుటపల్లి లో గ్రామసభ నిర్వహణ**
**మొక్కల సంరక్షణ, జల పరిరక్షణపై అవగాహన**



**రామాపురం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దిరేవుల రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం అంటే మనల్ని మనమే కాపాడుకోవడమేనని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కేవలం ప్రభుత్వాలే కాకుండా ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం, అటవీ నరికివేతను నివారించడం, నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భూమిని రక్షించవచ్చని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం, తడి-పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, జల వనరులను పరిరక్షించడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత వాతావరణం, స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీటిని అందించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ, బీసీ నాయకుడు గంప సుబ్బరాయుడు సచివాలయ అధికారులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మనవంతుసహాకారం అందిద్దాం!..

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం**
**జూన్5(ప్రజాజ్యోతిప్రతినిది)**
శ్రేయోభిలాషులరా, మిత్రులారా, ప్రియమైన కార్యకర్తలారా, పర్యావరణ పరిరక్షణకు. మన వంతు సహాయ సహకారాలు అందిద్దా మని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, పిలుపునిచ్చారు. శుక్రవారం సైకిల్ తొక్కి పర్యావరణ పరిరక్షణకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెట్లు పెంచుదాం పర్యావరణాన్నిరక్షిద్దాం అంటూ క్రమశిక్షణ కలిగిన నాయకులగా సూచనలు చేశారు. మనం పెంచే ప్రతీ చెట్టు భవిష్యత్ తరాలకు ప్రాణవా యువుగా పనికి వస్తుం దని ఆయన వివరిం చారు. మీఇంటి ఆవరణలో చెట్టునాటి పెంచే ప్రయత్నం చేయాలని ఆయనపిలుపునిచ్చారు పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వా ములు కావాలని ఆయన కోరారు.ప్రకృతినిపరిరక్షించడం స్వచ్ఛమైన వాతావరణాన్ని మనమే సృష్టించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. సైకిల్ తొక్కి ప్రకృతినిరక్షించే బాధ్యతమనదేనని నిరూపించారు.

# పర్యావరణ పరిరక్షణ మన భాధ్యత!..







**పర్యావరణ పరిరక్షణకు సైకిల్ పై వెళ్తూప్రజలకు సందేశం!..**
**పర్యావరణాన్నికాపాడుదాం!..భావితరాలను రక్షించుకుందాం!..**

**వి.ఆర్.పురం,జూన్5(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణ "మీ""మా"మనందరి బాధ్యతని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు,సూచించారు.శుక్రవారం ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి.గాంధీ బాబు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలక్ష్యంతోతన కార్యాలయం నుండి వివిధ వనమహోత్సవ కార్యక్రమాలకు సైకిల్ పై ప్రయా ణించారు. ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ కార్యాలయం,నుండి అటవీ శాఖ కార్యా లయం వరకు సైకిల్‌పై ప్రయాణిస్తూ పర్యావరణ సంరక్షణ, కాలుష్య నియంత్రణ మరియు పచ్చదనం పెంపుయొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేశారు.ఈసందర్భంగా గాంధీబాబు మాట్లాడుతూ, "పర్యావ రణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం మరియు సైక్లింగ్ వంటి పర్యావ రణహిత అలవాట్లను ప్రోత్స హించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చు" అని పేర్కొ న్నారు.పర్యావరణం అంటే ధురంగా ఉన్న అడవికాదు. నువ్వుకూర్చునే నేల,నువ్వుపీల్చేగాలి, నువ్వు త్రాగే నీళ్ళు,వీటిని కాపాడుకుంటే చాలు,భవిష్యత్ సురక్షితం మని వివరించారు. ప్రతీఒక్కరూ ఒక్క మొక్కనాటండి దానిని పెంచండి,రేపటి తరా నికి మంచి భవిష్యత్తు ఇవ్వండని ఆయన పిలుపునిచ్చారు. ఏ.ఎస్.డి.ఎస్.కార్యాలయంలో మొక్కనాటి, అటవీశాఖ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈకార్య క్రమంలో అటవీశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చెన్నూరు ప్రజా జ్యోతి జూన్ 5** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెన్నూర్ లో 7 తేదీ ఆదివారం కడప నగరం చెందిన ధ్రువ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం చెన్నూరు జడ్పీ బాలుర హై స్కూల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహాలు తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా లభించే సేవలు సంతానం లేని వారికి ప్రత్యేక పరీక్షలు మరియు సలహాలు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు మరియు మందులు ఉచితంగా ఇవ్వబడును, చిన్నపిల్లల సంబంధించిన అన్ని రకాల వ్యాధులు చూడబడును మరి ఉచితంగా మందులు పంపిణీ చేయబడును. చిన్నపిల్లలకు సంబంధించిన జలుబు, దగ్గు ,జ్వరము, డెంగు, టైఫాయిడ్, రక్తహీనత పిల్లల్లో పెరుగుదల లేకపోవడం. బరువు పెరగకపోవడం, అన్ని రకాల దీర్ఘకాలిక సమస్యలు చూడబడును, అదేవిధంగా పెద్దలకు సంబంధించిన జ్వరము, షుగరు, బిపి, థైరాయిడ్ మరియు దీర్ఘకాలిక సమస్యలకు చూడబడును, కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు చూడు పరీక్షలు చేయబడును. ఈ శుభ్రం లో పాల్గొన్న డాక్టర్లు కే సుదర్శన్ రెడ్డి, మౌనిక రెడ్డి, జె వసంత రెడ్డి, బి సూర్య తదితరు డాక్టర్ పాల్గొంటారని సమస్త వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# 8 తేదీన మండల సర్వసభ్య సమావేశం

**చెన్నూరు ప్రజా జ్యోతి జూన్ 5** మండల సర్వసభ్య సమావేశం 8 తేదీన సోమవారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు మండల సభా భవనంలో జరుగుతుందని ఈ సమావేశమునకు మండల అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ జరుగుతుందని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశము నందు వ్యవసాయము, వైద్యము, ఉపాధి హామీ, డ్వాక్రా, రెవిన్యూ, విద్యుత్ రోడ్లు భవనాలు, తాగునీటి, కేసీ కెనాల్, వసతి గృహము, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ , అంగన్వాడి, మొదలైన సమస్యల పైన చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తన సమాచారంతో హాజరు కావాలని, అదేవిధంగా ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యుడు హాజరు కావాలని ఆయన కోరారు. అన్ని శాఖల అధికారులు తప్పనిక హాజరుకావాలని ఆయన కోరారు.

# లక్ష్యం 'అగ్నివీర్'.... పట్టుదలతో సాధించిన ఇస్మాయిల్...!

**వ్యవసాయ కుటుంబం నుంచి దేశసేవ వైపు హోళగుంద యువకుడు అడుగులు**

**హోళగుంద, జూన్ 05, ప్రజా జ్యోతి న్యూస్ –** దృఢసంకల్పం, కఠోర శ్రమ ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని నిరూపించాడు హోళగుందకు చెందిన ఓ సామాన్య యువకుడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇస్మాయిల్, భారత సైన్యంలో చేరాలనే తన కలని సాకారం చేసుకుంటూ 'అగ్నివీర్ ఆర్మీ' ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మే 31న విడుదలైన ఫలితాల్లో విజయం సాధించడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**వ్యవసాయం నుంచి దేశసేవ వైపు**

హోళగుంద గ్రామానికి చెందిన కరీం సాబ్, జైతూన్ బీ దంపతుల కుమారుడు ఇస్మాయిల్. తండ్రి కరీం సాబ్ 15 సంవత్సరాల క్రితమే మృతి చెందడంతో తల్లి జైతూన్ బీ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇస్మాయిల్ చదువుపై ఎప్పుడూ శ్రద్ధ తగ్గించలేదు. హోళగుందలోనే తన పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేశాడు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం డిగ్రీలో చేరాడు. చదువుకుంటూనే దేశానికి సేవ చేయాలనే బలమైన కోరికతో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌కు సిద్ధమయ్యాడు.గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా జరిగిన అగ్నివీర్ ఆర్మీ శారీరక, వైద్య పరీక్షలలో ఇస్మాయిల్ మంచి ప్రతిభ కనబరిచాడు. ఎంతో మంది అభ్యర్థులు పోటీ పడిన ఈ ఈవెంట్స్‌లో పట్టుదలతో రాణించి, తుది ఎంపికకు అర్హత సాధించాడు.దేశవ్యాప్తంగా అభ్యర్థులు ఎదురుచూసిన అగ్నివీర్ తుది ఫలితాలు మే 31న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఇస్మాయిల్ పేరు విజేతల జాబితాలో నిలవడంతో అతని తల్లి,కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.అ ఒక సామాన్య రైతు బిడ్డ, డిగ్రీ చదువుతూనే దేశ సరిహద్దుల్లో దేశం కోసం పనిచేసే గొప్ప అవకాశాన్ని దక్కించుకోవడం పట్ల హోళగుంద గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇస్మాయిల్ తల్లిదండ్రులు కరీం సాబ్, జైతూన్ బీలను, అలాగే విజేత ఇస్మాయిల్‌ను పలువురు ప్రముఖులు, స్నేహితులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ఇస్మాయిల్ మరోసారి నిరూపించి, ఎందరికో ఆదర్శంగా నిలిచాడని ప్రజలు ఇస్మాయిల్ ను ప్రజలు అభినందిస్తున్నారు.



# సోమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతాం : చైర్మన్ నరేంద్రరెడ్డి

**నేడు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకారం**
**పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు కృతజ్ఞతలు**
**చైర్మన్ పదవికి, ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న కూటమి శ్రేణులు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు**
**ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని విజ్ఞప్తి**



**పోడూరు, (ప్రజాజ్యోతి), – జూన్ -05 :** పోడూరు మండలం కవిటం శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మాజీమంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, కవిటం గ్రామ పెద్దలు, దాతలు సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణం, అభివృద్ధికి అనునిత్యం పాటుపడతానని దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేంద్రరెడ్డి (జి.ఎన్.వి నరసింహారెడ్డి) స్పష్టం చేశారు. శనివారం ఉదయం కవిటంలో నిర్వహించనున్న సోమేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారానికి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ప్రమాణ స్వీకారం చేయనున్న బోర్డు సభ్యులు మేడపాటి ఆంజనేయ రెడ్డి, కవిటం వెంకట పుల్లారావు, సిర్రా రామకృష్ణ, కడలి అనంతలక్ష్మి, సుంకర వెంకటరమణ, శ్రీరాంపల్లి విజయ భాస్కరరావు (అర్చక ఎక్స్ అఫీషియల్ మెంబర్) శుభాకాంక్షలు తెలిపి ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగస్వాములు కావాలని చైర్మన్ నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. చైర్మన్ పదవికి కృషి చేసిన కూటమి పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరికి పేరు పేరు చొప్పున ధన్యవాదాలు తెలిపారు.

# మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో ప్రమాదం







**15మందికి గాయాలు**
**తీవ్ర గాయాలైన ఇద్దరినీ భద్రాచలం తరలింపు**

**చింతూరు జూన్ 5 ప్రజా జ్యోతి** సామర్లకోట మండలం మేడపాడు గ్రామానికి చెందిన కొంతమంది విహారయాత్రకి శుక్రవారం దోస్త్ వాహనంలో సుమారు 25 మంది బయలుదేరారు.మారేడుమి ల్లి సందర్శించిన అనంతరం చింతూరు మండలంలోని వాటర్ ఫాల్స్ ను సందర్శనార్థం బయలుదేరారు. వాహనంలో పరిమితికి మించి ఓవర్ లోడ్ అవ్వడంతో డ్రైవర్ అదుపుతప్పి ఘాట్ రోడ్లో ఉన్న దుర్గాదేవి గుడి సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనకి సంబంధించిన వివరాలను ఎస్పి హేమంత్ కుమార్ వివరిస్తూ ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయని . తీవ్ర గాయాలైన ఇద్దరిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఓవర్ లోడ్ తోటి, సుమారు పాతికమందిని ఎక్కించి డ్రైవింగ్ చేసినందుకు డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఏఎస్పీ స్వయంగా సందర్శించి క్షతగాత్రులను చింతూరు హాస్పిటల్ లో వైద్యచికిత్సలు నిర్వహించడం జరిగింది ప్రమాదవ సమయంలో సకాలంలో పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య సిబ్బంది స్పందించారని తెలిపారు.

## మొక్కల పెంపకం సామాజిక బాధ్యత.



**ముత్తుకూరు ,జూన్ 5 (ప్రజా జ్యోతి)** మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా భావించాలని అటవీ శాఖ ఉన్నతాధికారి మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని స్వయంకృషి రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహించింది. సీడ్ బాల్స్ తయారీకి ఈ కార్యక్రమంలో శ్రీకారం చుట్టారు. కార్యదర్శి శ్రీలత, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, వన సంరక్షణ సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆధ్వర్యంలో!..

**మండలంలోమంజూరైన రెండు షాప్,లకు!..**

**జూన్ నుండి సరుకులు!.తహసీల్దార్ సరస్వతి!..**





**వి.ఆర్.పురం జూన్5(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలో నూతన ప్రభుత్వ రేషన్ షాప్,లను తహసీల్దార్ సర స్వతి, పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. తమ్మాయిపేటలో ఒక రేషన్ షాపు, వరరామచంద్రాపురంలో ఒక షాపు, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ్మాయిపేట షాపులో నూతిగూడెం, గుర్రంపేట, తమ్మా యిపేట, గ్రామాల ప్రజలు రేషన్ తీసుకొనే అవకాశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరరామచంద్రాపురం,రేషన్ షాప్ నుండి కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్ లో,ధర్మాతాళ్లగూడెం,"అండ్" వి.ఆర్. పురం, పెట్టావారివీధి, లబ్ధిదారు లకు ఇవ్వనున్నట్లు వివరించారు. పైన తెలిసిన షాప్,ల ద్వారా!కార్డు కలిగిన లబ్ధిదారులు మిషన్ నందు వెలిముద్ర వేసి సరుకులు పొందాలని సూచించారు.

## నెరనికి చెరువులో పూడికతీత పనులు ప్రారంభం

**ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాలతో పూడికతీత పనులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న 3 గ్రామాల ప్రజలు,రైతులు**



**హొళగుంద, జూన్ 05,ప్రజా జ్యోతి న్యూస్ –** అనేక సంవత్సరాలుగా నెరనికి గ్రామ చెరువులోకి నీరు రాకుండా అడ్డంగా పేరుకుపోయిన మట్టిని తొలగించే పనులను ఆలూరు నియో జకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆశీస్సులతో ఈ పూడికతీత పనులు ప్రారం భించినట్లు టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,దేవరగట్టు ఆలయ చైర్మన్ వీరనాగప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెరనికి గ్రామ చెరువులోకి వర్షపు నీరు రాకుండా దాదాపు 300 మీటర్ల పొడవు, 30 అడుగుల వెడల్పుతో భారీగా మట్టి పేరుకుపోవడంతో ఎన్నో ఏళ్లుగా చెరువులోకి నీరు చేరక గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను స్థానిక నాయకులు, ప్రజలు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకువెళ్లగా,తక్షణమే స్పందించి, పూడికతీత పనుల కోసం జేసీబీ వాహనాన్ని పంపి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి చొరవతో మట్టి అడ్డంకులను తొలగించడంతో... నెరనికి, నెరనికి తండా, కొత్తపేట గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాలకు చెరువు నిండుతుందని, తమ సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేస్తూ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, శివ ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధా నాగరాజు, గిరప్ప, తర్నాలి కొత్తపేట శీను, బుడ్డ గిరప్ప, శంకర్ నాయక్, విటల్ నాయక్, లోక్యా నాయక్, రాజేష్, తదితర ముఖ్య నేతలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జి ఎం

**రామాంజనేయులకుఘన సన్మానం**



**బేతంచెర్ల : జూన్ 05 ,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఈవో, డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానంలో క్రియేటివిటీ గ్రూప్ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో శానిటైజర్ సూపర్వైజర్లు సి.రాము ,పి. మధు, వారల చిన్న మద్దిలేటి స్వామి, కె. కార్తీక్, పిట్ల మద్దిలేటి స్వాములు కలిసి ఎం. రామాంజనేయులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి, బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో దేవదాయ శాఖ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ సిబ్బంది, భక్తులు మరియు క్రియేటివిటీ గ్రూప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు సర్వం సిద్ధం: బీఎల్ఓలకు కిట్ల పంపిణీ

| S.No | Activity | Timeline |
|---|---|---|
| 1 | Preparation, Training & Printing | 05.06.2026 to 14.06.2026 |
| 2 | House to House Visits by BLOs | 15.06.2026 to 14.07.2026 |
| 3 | Rationalization of Polling Stations | By 14.07.2026 |
| 4 | Publication of Draft Electoral Roll | 21.07.2026 |
| 5 | Period for filing claims and Objections | 21.07.2026 to 20.08.2026 |
| 6 | Notice Phase/ disposal of Claims and Objections | 21.07.2026 to 18.09.2026 |
| 7 | Publication of Final Electoral Roll | 22.09.2026 |



**హొళగుంద, జూన్ 05, ప్రజా జ్యోతి న్యూస్ –** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓ లకు శుక్రవారం ఇన్చార్జి తహసిల్దార్ నిజాముద్దీన్ సర్వే కిట్లను పంపిణీ చేశారు.

**జూన్ 15 నుండి ఇంటింటి సర్వే**

జూన్ 15 నుండి జులై 14 వరకు బీఎల్ఓలు నియోజకవర్గాల్లోని ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను సమగ్రంగా సర్వే చేయనున్నారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు మరణించిన లేదా ఊరు వదిలి వెళ్లిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలను ఈ సర్వే ద్వారా పూర్తి చేస్తారు.

**అధికారిక షెడ్యూల్ వివరాలు**

**జూన్ 05 నుండి జూన్ 14:** సన్నాహక కార్యక్రమాలు, అధికారులకు శిక్షణ మరియు అవసరమైన మెటీరియల్ ప్రింటింగ్.

జూన్ 15 నుండి జులై 14: బీఎల్ఓల ద్వారా క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహణ.

**జులై 14 లోగా:** పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

**జులై 21:** ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ.

**జులై 21 నుండి ఆగస్టు 20:** అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణకు అవకాశం.

**సెప్టెంబర్ 22:** తుది ఓటర్ల జాబితా అధికారిక ప్రచురణ.

ఇంటింటి సర్వేకు వచ్చే బూత్ స్థాయి అధికారులకు బి ఎల్ ఓ లకు ప్రజలందరూ సరైన వివరాలు అందించి, ఓటర్ల జాబితా పారదర్శకతకు సహకరించాలని అధికారులు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

# నేడు సాకారమవుతున్న పేదల ఇంటి కల..!





**ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 40 మందికి గృహాల మంజూరు**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరిదేవిపేటలో ప్రత్యేక గ్రామసభ**

**ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలి: అమరవరపు రాము**

**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వంలో నెరవేరుతోందని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గౌరిదేవిపేట గ్రామపంచాయతీలో సచివాలయ కార్యదర్శి శ్రీలక్ష్మి అధ్యక్షతన హౌసింగ్ లబ్ధిదారులతో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరవరపు రాము మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. అనంతరం హౌసింగ్ అంశంపై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం కింద గౌరిదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇల్లు లేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు గృహాల మంజూరు జరిగిందన్నారు. సర్వే ఆధారంగా అర్హత సాధించిన 40 మంది లబ్ధిదారులకు నూతన గృహాలు మంజూరైనట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామసభలో ముక్కెర భద్రరావు, మల్లెల లక్ష్మణరావు, బొమ్మగాని శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, హౌసింగ్ లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు..ఎటపాకలో వైసీపీ నిరసన

**సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు: వైసీపీ నేతలు**



**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన దగా, మోసపూరిత పాలనగా నిలిచిందని ఎటపాక మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే మెరుగైన సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి మహిళకు "ఆడబిడ్డ నిధి" అందిస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ గురించి మాట్లాడకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. పరిశ్రమల స్థాపన పేరుతో ప్రకటనలు మాత్రమే చేస్తున్నారని, వాస్తవానికి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల కేటాయింపుల విషయంలో కూడా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరసనగా "వెన్నుపోటు" కార్యక్రమాన్ని ఎటపాక మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు నిర్వహించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షుడు తోట శశికుమార్, మాజీ సర్పంచ్ బుద్ధ ఆదినారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతిని రక్షిద్దాం రేపటి తరానికి

**పచ్చని భవిష్యత్తును ఇద్దాం**

**హాలహర్వి ఎస్సై టి. ఈశ్వరరావు**



**హాలహర్వి జూన్ 5, (ప్రజా జ్యోతి)** పార్టీలకు అతీతంగా బాపురం గ్రామ ప్రజలు సహకారంతో శ్రీ బసవేశ్వర దేవాలయం రోడ్డుకు ఇరువైపులా ,చుట్టుపక్కన చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాలహర్వి ఎస్సై ఈశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని రక్షిద్దాం.. రేపటి తరానికి పచ్చని భవిష్యత్తును ఇద్దాం ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్లాస్టిక్‌ను విడనాడదాం.. పచ్చదనాన్ని పెంచుదాం "మనకు జీవాన్ని ఇచ్చే ప్రకృతిని మనం కాపాడుకుంటే.. ఆ ప్రకృతి మనల్ని, మన రాబోయే తరాలను కంటికి రెప్పలా కాపాడుతుంది".పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత వల్ల ముప్పులో పడుతున్న మన భూగోళాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతను గురించి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బాపురం గ్రామ పెద్దలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థాన సమస్యలపై కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం







**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారుల హామీ**

**హోళగుంద, జూన్ 05, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి వారి దేవస్థాన అభివృద్ధి, భక్తుల భద్రత మరియు ఆలయ సమస్యలపై దేవస్థాన పాలకమండలి సభ్యులు సుధాకర్ అధికారులను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి ఐ.ఎ.ఎస్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐ.పి.ఎస్, మరియు ఆదోని ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి లను విడివిడిగా కలిసి ఆలయ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు.

**భక్తుల భద్రతకై ప్రత్యేక పోలీస్ అవుట్ పోస్ట్: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు సుధాకర్,ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసి, ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రానికి ఏపీ నుండే కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా భారీగా భక్తులు వస్తారని వివరించారు.సాధారణ రోజుల్లో (సోమ, గురువారాల్లో) 5 నుండి 7 వేల మంది, అమావాస్య రోజుల్లో 50 వేల మంది, కార్తీక మాసంలో లక్ష మంది, శ్రావణ మాస ఉత్సవాల్లో దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు.

రద్దీ సమయాల్లో భక్తులు క్యూలైన్లు పాటించకుండా వివిధ గేట్ల ద్వారా లోపలికి ప్రవేశించడం వల్ల సాధారణ భక్తులు అసహనానికి గురవుతున్నారని, మొబైల్ ఫోన్లు, వస్తువుల దొంగతనాలు జరుగుతున్నాయని ఎస్పీ దృష్టికి తెచ్చారు. ఆదోని, కోసిగి, ఉరుకుంద ప్రధాన రహదారులపై వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ భక్తుల భద్రత దృష్ట్యా ప్రతి అమావాస్య మరియు రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని కేటాయిస్తామని, అవుట్ పోస్ట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**నీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్ డా. ఎ. సిరి సానుకూలత**

అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి ను కలిసి ఆలయంలో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్య, రోడ్ల దుస్థితి, ట్రాఫిక్ సమస్యలను వివరించారు.సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్, నీటి కొరత మరియు రోడ్ల అభివృద్ధికి సంబంధించి వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తానని చెప్పారు. అంతేకాకుండా, త్వరలోనే స్వయంగా ఉరుకుంద క్షేత్రాన్ని సందర్శించి సమస్యలను పరిశీలిస్తానని భరోసా ఇచ్చారన్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు తెప్పిస్తాం: ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి**

ఆదోని ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి ఆలయ సభ్యులు కలిసి ఆలయ సమగ్ర అభివృద్ధికి సహకరించాల్సిందిగా పాలకమండలి సభ్యులు కోరారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉరుకుంద క్షేత్ర అభివృద్ధికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు రప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని,ఆలయంలోని ప్రధాన సమస్యలను సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎస్పీ, కలెక్టర్ లకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు అయ్యప్ప, ఎస్.చిన్న రంగస్వామి, రవికుమార్,చిదానంద మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమం





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారి పిలుపు మేరకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినది. మనకు జన్మనిచ్చి, ప్రేమను పంచి, జీవితానికి పునాది వేసిన అమ్మను స్మరించుకుంటూ, ఆమె పేరుతో ఒక మొక్కను నాటి ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిస్తున్నాము. ఒక మొక్కను నాటడం అంటే కేవలం చెట్టును పెంచడం మాత్రమే కాదు, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం మరియు సురక్షితమైన భవిష్యత్తును అందించడమే. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువత, మహిళలు మరియు ప్రతి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి ఈ హరిత యజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామనరు అమ్మ ప్రేమకు గుర్తుగా ఒక మొక్కను నాటి, పచ్చని కొనసీమ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం. ఈ కార్యక్రమం కు ముమ్మడివరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు మట్ట సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కుల ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి 20 మందికి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకున్న వారికి పేదవారి కుటుంబానికి పెద్ద కొడుకుల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తూ ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గం దాదాపు 20 మందికి గాను 5,72,849 రూపాయల అందించడం జరిగినది. ఇప్పటివరకు గుంతకల్లు నియోజకవర్గం లో మొత్తం దాదాపుగా 848 మంది గాను 5 కోట్ల 73 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల తీసుకున్నా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మమ్మలను ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# చింతకొమ్మదిన్నెకు నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.వి. నాగేశ్వర రెడ్డి

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ జూన్**



చింతకొమ్మదిన్నె మండల నూతన తహసీల్దార్‌గా బి.వి. నాగేశ్వర రెడ్డి బాధ్య తలు స్వీకరిం చారు. ఈ సం దర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి అభినం దనలు తెలి పారు. బాధ్య తలు చేప ట్టిన అనం తరం ఆయ న మాట్లా డుతూ, ప్రజ లకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ సేవలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ప్రజా సేవే తన ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జి ఎం. రామాంజనేయులకు ఘన సన్మానం



**బేతంచెర్ల, జూన్ 5 (ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఈవో, డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్యతో పాటు ఎరుకలచెరువు శివ, లొడ్డ రామమద్దయ్య, వారల రాముడు, నంద్యాల జిల్లా బ్యూరో చీఫ్ వి.మద్దిలేటి స్వామి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడ్డ శేఖర్, వల్లంపాడు వెంకటేశ్వర్లు, పొట్టల శివనారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం. రామాంజనేయులుకు దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి, బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. రాయలసీమ దేవదాయ శాఖ డీసీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో దేవదాయ శాఖ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పితాని వెంకట్ జన్మదిన వేడుకలు



**కొమ్ము చిక్కాలలో వెంకట్ కు నాయకుల శుభాకాంక్షలు**

**పోడూరు, (ప్రజాజ్యోతి),– జూన్ –05 :** మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ జన్మదిన వేడుకలు పోడూరు మండలం కొముచిక్కాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆచంట నియోజకవర్గం పోడూరు పెనుగొండ ఆచంట పెనుమంత్ర మండలాల నుంచి టిడిపి శ్రేణులు, కూటమి నాయకులు పితాని వెంకట్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పూలమాలలు సాలువాలు పుష్ప గుజ్జాలతో ఆయన కొమ్ముచిక్కాలలోని స్వగ్రహానికి బారులు తీరారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకత్వ లక్షణాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న పితాని వెంకట్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. యువ నాయకుడు, మృదుస్వభావి, స్నేహశీలి, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా నాయకుల్లో ఆదరణ పొందారు. ఆయన తండ్రి పితాని సత్యనారాయణ ఆశయ సాధనకు, ప్రజా సంస్థల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన చేస్తున్న సేవలు విశేషం. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, టిడిపి పోడూరు గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, ఆచంట ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, పోడూరు గ్రామ మాజీ ఉపసర్పంచి శిలబోయిన జయరామకృష్ణ, టిడిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు బొక్క సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ కుసుమే మోసేను, పాటు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు పితాని వెంకట్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు శిక్షణ కార్యక్రమం



**కౌతాళం, జూన్ 05 ప్రజా జ్యోతి**మండలంలోని 58 ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీల సిబ్బందికి శుక్రవారం రోజున ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, పోషకాహార విలువలు, విద్యార్థులకు సురక్షితమైన మరియు నాణ్యమైన భోజనం అందించే విధానాలపై అవగాహన కల్పించబడింది. శిక్షణ అనంతరం వంట ఏజెన్సీల సిబ్బందికి వంటల పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేయబడినవి.ఈ కార్యక్రమం ద్వారా వంట సిబ్బందిలో నైపుణ్యాభివృద్ధి మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజన సేవల పట్ల మరింత బాధ్యత పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు1మరియు 2,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్ప లత, సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, టిడిపి టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజా నందు, మహమ్మద్, నర్సన్న, మల్లయ్య సంబంధిత సిబ్బంది మరియు వంట ఏజెన్సీల ప్రతినిధులు, ఎంఈఓ రామాంజనేయులు,ఎంఈఓ 2 శోభారాణి పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో 'మన డబ్బులు మన లెక్కలు' యాప్‌పై విస్తృత అవగాహన





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అన్ని గ్రామ సంఘాల సభ్యులకు 'మన డబ్బులు మన లెక్కలు' మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు.

**యాప్ ముఖ్య ఉద్దేశాలు:**

**పారదర్శకత: సంఘ** సభ్యుల పొదుపు, స్త్రీనిధి, బ్యాంకు రుణాలు, అప్పుల నిల్వలు, ఇతర ఆర్థిక లావాదేవీలను సభ్యులే నేరుగా యాప్‌లో చూసుకునే వెసులుబాటు.

**ఆర్థిక క్రమశిక్షణ:** లావాదేవీలపై స్పష్టత రావడం ద్వారా సభ్యుల్లో జవాబుదారీతనం పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. ఫిర్యాదుల పరిష్కారం: లెక్కల్లో తేడాలు గమనిస్తే సభ్యులు యాప్ ద్వారానే నేరుగా ఫిర్యాదు చేసే సౌకర్యం ఉంది.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**
ఏపీఎం, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు (సి సి లు), గ్రామ సంఘ సహాయకులు (వి ఓ ఎలు) పాల్గొని సభ్యులకు యాప్ డౌన్‌లోడ్, వినియోగంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ప్రతి సభ్యురాలు యాప్‌ను తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని నెలవారీ లావాదేవీలు సరిచూసుకోవాలని అధికారులు సూచించారు. వాట్సాప్ ఫార్వర్డ్ కోసం ఇంకా షార్ట్ వెర్షన్ కావాలంటే చెప్పండి.

# సేంద్రీయ ఎరువులతో సారవంతమైన నేల





**- మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు**

**- తోలాపి గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం**

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తోలాపి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేల సంరక్షణ , సేంద్రీయ వ్యవసాయం ,సమతుల్య పోషక యాజమాన్యం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా రైతులతో ప్రత్యక్షంగా చర్చించి ,రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోతున్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పంటల దిగుబడి మెరుగుపడుతుందన్నారు. సమతుల్య పోషక యాజమాన్యం ద్వారా పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించడం చాలా ముఖ్యమని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భాగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నేలలో కార్బన శాతాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. ఇందులో భాగంగా నీటి కుంతల ఏర్పాటు ,పచ్చిరొట్ట ఎరువుల సాగు , నవధాన్యాల పంటల సాగు ,వంటి పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ భూముల సారవంతతను కాపాడుకోవటం ప్రతీ ఒక్క రైతు బాధ్యత అని తెలిపారు. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని వినియోగించుకుని పంట దిగుబడి పెంచే పద్ధతులను అవలభించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.సి శ్రీకాకుళం వ్యవసాయాధికారి ఎం రేణుకా సాయి ,వి. ఏ. ఏ బి రేణుక ,గ్రామ పెద్దలు గంగాధర్ , సత్యం ,నరసింహారావు ,పప్పల శ్రీనివాస రావు ,పొన్నాడ రామకృష్ణ ,రైతులు పాల్గొన్నారు.

# కత్తిపూడిలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగు తమ్ముళ్లు సైకిల్ ర్యాలీ

**--వెన్నా శివ నివాసం నుండి ప్రధాన రహదారుల గుండా సాగిన ర్యాలీ**






**కాకినాడ జిల్లా జూన్ 05(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైకిళ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ వెన్నా శివ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కత్తిపూడి ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో పర్యావరణ పరిరక్షణ,ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు,గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.సైకిల్ వినియోగాన్ని పెంచితే కాలుష్యం తగ్గుతుందని, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నాయకులు వివరించారు.ఈ సందర్భంగా వెన్నా శివ,కీర్తి సుభాష్,వీర్ల సూరిబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వాహనాల వినియోగం తగ్గించి సైకిళ్లను ప్రోత్సహించాలని,మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు.పీఎం నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,వీర్ల సూరిబాబు,గాబు కృష్ణ మూర్తి,బొమ్మిడి సత్తిబాబు,బద్ది రామారావు ఈగళ్ళ దేవుళ్ళు,పోలం చిన్నా,సర్ణం గోవిందు,రాజాల చిట్టిబాబు,సాదనాల లక్ష్మీబాబు,కంచిబోయిన శ్రీను,కేళంగి జనార్దన్,రౌతు శివ, అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,యువత పాల్గొన్నారు.

# విశ్వ పరిరక్షణ కాపాడాలంటే ప్రతి మనిషి ఒక చెట్టు నాటాలని,ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**:-సీఈఓ వెంకటేష్,ఎంపీడీవో స్వర్ణలత, పంచాయతీ సెక్రెటరీ యోగేశ్వర్ రెడ్డి సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు,డైరెక్టర్లు కురువ వీరేష్ ,మహబూబ్ బాషా**



**కౌతాళం, జూన్ 05 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సొసైటీ ఆవరణంలో చెట్లు మొక్కలను నాటడం జరిగింది.సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ... "ఒక్క మనిషి -- ఒక్క చెట్టు" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,నేడు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువును అందించే అమూల్యమైన సంపద అవుతుందని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చదనాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు.ఒక్క మొక్క నాటుకుందాం రేపటి తరాన్ని కాపాడుకుందాం" అనే సందేశంతో ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్యపాత్ర పోషించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఈసి రఫిక్ ఫీల్డ్ అసిస్టెంట్ లింగన్న, ఉపాధి శ్రామికులు,మరియు సొసైటీ సిబ్బంది, టిడిపి నాయకులు, గిరి,ముఖన్న,రమేష్, రేవన్న, గొట్టయ్య, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్తీక్ ను సన్మానించిన టిడిపి నాయకులు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 5** బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దారుగా ఉద్యోగ పదోన్నతి పొందిన కార్తీక్ ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి,నాయకులు పూజా శివ యాదవ్,సుధాకర్,గంగరాజు, రమణారెడ్డి,జయన్న, సూర్యనారాయణ, మస్తాన్ తదితరులు ఉన్నారు. అలాగే మండల రెవెన్యూ సిబ్బంది కూడా తాసిల్దార్ కార్తీక్ కు సాలువ పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిటి సాంబశివారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,సోమిరెడ్డిపల్లె పంచాయతీ విఆర్ఓ సుధాకర్,తదితర వీఆర్వోలు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అధికారులు




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చింత కొమ్మ దిన్నె మండల పరిషత్ అభివృద్ధి అది ,కారి కార్యాలయ ఆవ రణలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనం గా జరిగింది. ఈ కార్య క్రమం లో డిప్యూటీ ఎంపీ డీవో మల్లేశ్వర్ రెడ్డి, ఏపీ వో రామాంజులు రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని మొక్కలు నాటారు. వీరితో పాటు గ్రామ పెద్ద మహేశ్వర్ రెడ్డి కూడా పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని, పచ్చదనం పెంపుతోనే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించగలమని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

# హాలహర్వి నూతన తహాశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**హాలహర్వి జూన్ 05, ప్రజాజ్యోతి** హాలహర్వి మండలం నూతన తహాశీల్దార్ యం. ఓంకారేశ్వర ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.దళారులను సంప్రదించకుండా నేరుగా తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. డిప్యూటీ తాహాశీల్దార్ హెచ్ ఎన్ ఎస్ యూనిట్ 4 కర్నూలు నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రమోషన్ లో హాలహర్వి తహాశీల్దార్ బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.గతంలో హలహర్వి తహాశీల్దార్ గా ఉన్న నారాయణ రెడ్డి నంద్యాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాహాశీల్దార్ లక్ష్మీనారాయణ, రీసర్వ్ డిటి బ్రహ్మయ్య ,ఆర్ ఐ. రాజశేఖర్ గౌడ్ , జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, ఏ ఎస్ ఓ పావని, మండల సర్వేర్ మంజు భార్గవి,వీఆర్వోలు, సర్వేయర్లు, తలారులు శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**




**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నందు ఎస్ ఐ ఆర్ పై నియోజకవర్గం పరిధిలో ఉన్న క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్చార్జిలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సర్ కార్యక్రమం అనగా ఓటరు జాబితా సరిచూసుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే బిఎల్ఓ లకు తెలియపరచాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం కావాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్చార్జ్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉదయం 9:30 నుండి 11:30 వరకు విద్యుత్ అంతరాయం



**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** నేడు విద్యుత్ మరమ్మతులు కారణంగా పట్టణంలోని 60 అడుగుల రోడ్, ఆరంజ్ హోటల్. వేద హాస్పిటల్ మరియు సాయి కృష్ణ హాస్పిటల్ ఆర్టీసీ బస్టాండు గవర్నమెంట్ హాస్పిటల్ , ఆర్టీసీ బస్టాండ్, ఏరియా నందు ఉదయం 9:30 నుండి 11:30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడి నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఏఈ ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# ప్రకృతిని కాపాడుకుందాం.. భావితరాలకు భవిష్యత్తునిద్దాం

**నెల్లిపాక రేంజ్ పరిధిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**వర్షాకాలంలో అటవీ ఖాళీ స్థలాల్లో సీడ్ బాల్స్ వెదజల్లేందుకు ఏర్పాట్లు**





**ఎటపాక, జూన్ 05 (ప్రజాజ్యోతి):** రాష్ట్రాన్ని "హరితాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, ఎటపాక మండలం నెల్లిపాక రేంజ్ పరిధిలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీకి శ్రీకారం చుట్టగా.. నెల్లిపాక రేంజ్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా చేపట్టారు.విత్తన బంతుల తయారీకి విశేష స్పందన .. ఉదయం నుంచే తునికిచెరువు, నల్లకుంట, కొత్తపల్లి సెక్షన్లతో పాటు బండిరేవు గ్రామాల్లో అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్) సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విత్తన బంతులను తయారు చేశారు. ఉసిరి, చింత, గానుగ, నల్లమద్ది, తెల్లమద్ది, యోగిసా వంటి అటవీ వృక్షాల విత్తనాలతో వీటిని రూపొందించారు. ఈ నెల 15వ తేదీ వరకు విత్తన బంతుల తయారీ కొనసాగుతుందని, రానున్న వర్షాకాలంలో వీటిని అటవీ ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాల్లో వెదజల్లి పచ్చదనాన్ని పెంపొందిస్తామని నెల్లిపాక రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ (ఆర్ఎఫ్ఓ) సత్యనారాయణ మూర్తి తెలిపారు. పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నవోదయ, సీతాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీ సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, నేల, జల వనరుల సంరక్షణకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల స్థలాలపై రోడ్డు.. ఎవరి ప్రయోజనాల కోసం?--దవులూరి దొరబాబు

**--జగనన్న లేఅవుట్‌లో 57 మంది లబ్ధిదారుల భూములపై ఆక్రమణ ఆరోపణలు**

**--నష్టపోయిన పేదలకు తక్షణ న్యాయం చేయాలని దొరబాబు డిమాండ్**



**కాకినాడ జిల్లా జూన్ 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం మండలంలో జి రాగంపేట జగనన్న లేఅవుట్‌లో పేదలకు కేటాయించిన స్థలాలపై ఆక్రమణ జరిగిందంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదల కోసం కేటాయించిన 57 మంది లబ్ధిదారుల స్థలాల మధ్య నుంచి 40 అడుగుల రహదారిని నిర్మించుకోవడం ద్వారా వారికి అన్యాయం జరిగిందని పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దవులూరి దొరబాబు ఆరోపించారు.ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కుమారుడు తన సొంత లేఅవుట్‌కు అనుసంధానంగా ఈ రహదారిని నిర్మించుకున్నారని ఆయన పేర్కొన్నారు.పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూములను స్వప్రయోజనాల కోసం వినియోగించడం ఏంటని మండిపడ్డారు.ఈ చర్య వల్ల 57 మంది లబ్ధిదారులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి,ఆక్రమణకు గురైన భూములను పునరుద్ధరించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొని నిరసన తెలిపారు.

# గాలి దుమారానికి కూలిన ఇంటి గోడ

**గిరిజన కుటుంబానికి తప్పిన ప్రాణాపాయం**





**కూనవరం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధిలోని బొజ్జరాయిగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వీచిన భారీ గాలి దుమారానికి ఒక గిరిజన కుటుంబానికి చెందిన ఇంటి గోడ ఒక్కసారిగా కూలిపోయింది. గ్రామానికి చెందిన మీడియం రమేష్ అనే వ్యక్తికి చెందిన నివాస గృహపు గోడ గాలి తాకిడికి తట్టుకోలేక కుప్పకూలింది. గోడ కూలిన సమయంలో ఆ గదిలో కుటుంబ సభ్యులెవరూ లేకపోవడంతో తృటిలో పెద్ద ప్రాణాపాయం తప్పింది. దీంతో ఆ కుటుంబం తీవ్ర భయాందోళనలకు గురైంది.కట్టుకున్న ఇల్లు ఇలా దెబ్బతినడంతో ఆ గిరిజన కుటుంబం నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడింది. గాలి దుమారం సృష్టించిన ఈ బీభత్సంతో తీవ్ర నష్టపోయిన సదరు పేద గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానికులు కోరుతున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం








**బేతంచెర్ల, జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బేతంచెర్ల నగర పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం కొత్త బస్టాండ్ వద్ద మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. నగర పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, పశువైద్యశాల, పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, ఎస్ఐ రమేష్ బాబు, ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ సారిక మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మొక్కల పెంపకం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పట్టణాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ, సచివాలయ, మెప్మా సిబ్బంది మొక్కలు నాటగా, ఏడీ వెటర్నరీ డాక్టర్, బీజేపీ మండల కన్వీనర్ రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య సూత్రం

**సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి**

**జమ్మలమడుగు పాత బస్టాండ్ కూడలిలో నిర్వహణ**



**ప్రజా జ్యోతి న్యూస్ (జమ్మలమడుగు)** మనుషుల ఆరోగ్యంగా ఉంటేనే వ్యవస్థ సుభిక్షంగా ఉంటుంది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం ఉంటుంది, పారిశుధ్య సేవకులు పనిచేస్తేనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి అంటూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పాత బస్టాండ్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఉపదేశించారు. మున్సిపల్ కమిషనర్ కె. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మానవత ద్వారా అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమన్నారు. సంస్థ సెక్రటరీ జి. నరసింహులు ప్రసంగిస్తూ పట్టణంలో వ్యక్తులు ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగిస్తూ వాటిని కాలువలో పడేస్తున్న సందర్భంలో వాటిని వెలికి తీసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్ర వహిస్తున్న పారిశుధ్య సేవకులే గొప్ప వారన్నారు. ఆరోగ్యం చెడిపోతే దానిని బాగు చేయడానికి డాక్టర్లు ఉన్నారు, కానీ ఆరోగ్యం దెబ్బతినకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ కాపాడే పారిశుద్ధ్య సేవకులే చాలా గొప్పవారు అంటూ కొనియాడారు. ఈ సందర్భంగా మాధవ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ సేవకుల సేవను గుర్తిస్తూ వారికి మానవత సంస్థ తరఫున చిరు కానుకగా స్టీల్ కారియర్లను అందజేస్తూ.. సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ బట్ట సంచులు, స్టీల్ క్యారియర్లను ఉపయోగిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. అనంతరం 90 మంది పారిశుద్ధ్య సేవకులకు మానవత సంస్థ తరఫున స్టీల్ బాక్స్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, మానవతా సంస్థ సిబ్బంది డి ఓబుల్ రెడ్డి, పి తిరుపతయ్య, శివగణపతి, రామ్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్, టి. నరసింహులు, ఈశ్వర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీల్లో కృష్ణపట్నం విద్యార్థుల ప్రతిభ...





**ముత్తుకూరు ,జూన్ 5(ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో మండలంలోని కృష్ణపట్నం హైస్కూల్ కు చెందిన 6 మంది విద్యార్థిని, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు కృష్ణపట్నం గ్రామం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సరళ తెలిపారు. క్విజ్, స్లోగన్ రైటింగ్, చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుతులను వరుసగా పదో తరగతి విద్యార్థులైన జి పవన్ కుమార్, కే పూజిత, ఎల్ హేమవతి పొందారు. స్లోగన్ రైటింగ్ లో తృతీయ బహుమతిని కే విష్ణు ప్రియ సాధించారు. వ్యాస రచనతో పాటు స్పీచ్ పోటీల్లో ప్రత్యేక బహుమతులను సాయి ప్రియ, సుప్రియలు కైవసం చేసుకున్నట్లు హెచ్ఎం సరళ తెలిపారు. విద్యార్థులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించినారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ అభ్యున్నతకు నిరంతరం తమను ప్రోత్సహిస్తూ పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు హెడ్మాస్టర్ సరళకు కృతజ్ఞతలు తెలిపారు

# బద్వేలులో భూ సమస్యల పరిష్కార వేదిక





**- కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హాజరు**

**క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** బద్వేలు ప్రజల భూ సంబంధిత సమస్యలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నేరుగా నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "భూ సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం శుక్రవారం బద్వేలులో ఘనంగా జరిగింది. కడప జిల్లా బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర గ్రాండ్‌లో నిర్వహించిన ఈ వేదికకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ నిధి మీనా డిసిసి బ్యాంక్ చైర్మన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్డీఓ చంద్రమోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. బాధితుల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు స్టాళ్ల వద్ద బాధితుల సమస్యలను నమోదు చేసుకున్నారు. రైతులు, ప్రజలు తమ భూ వివాదాలు, ఆన్‌లైన్ రికార్డుల తప్పులు, పట్టాదారు పాస్‌బుక్ జాప్యం, సరిహద్దు సమస్యలను నేరుగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు విన్న వెంటనే కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఆర్డీఓ చంద్రమోహన్ అర్జీలను పరిశీలించి, సంబంధిత తాసిల్దార్లకు, సర్వే అధికారులకు బదలాయించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, "భూ సమస్యల కోసం రైతులు ఇక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 'ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు' విధానంతో అధికారులమే మీ వద్దకు వస్తున్నాం" అని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు ట్రాకింగ్ నెంబర్ కేటాయించి, పరిష్కార పురోగతిని బాధితుల మొబైల్‌కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేసే ఏర్పాటు చేశామన్నారు. ప్రతి అర్జీకి రసీదు ఇచ్చి, నిర్ణీత గడువు 30 రోజుల్లో పరిష్కారం చూపించే పూర్తి బాధ్యత రెవెన్యూ యంత్రాంగం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. రీ సర్వే, రికార్డుల ప్రక్షాళన, సరిహద్దు వివాదాలు, పాస్‌బుక్ జారీలో జాప్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సర్వేయర్లు, వీఆర్వోలు అన్ని శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన బచ్చు సుజాత కుటుంబసభ్యులు







**శుక్రవారం పూజకు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...........**

**చాగలమర్రి , జూన్ 05( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో బచ్చు సుజాత వడిబియ్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు. ఉభయదారులుగా శ్రీ వాసవి యువజన సంఘం ఉపాధ్యక్షుడు బచ్చు సుగుణాకర్ సతీమణి సుజాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పటించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**: ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు**

కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రకృతిని కాపాడుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అధికారులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక వాటర్ వర్క్స్ కాంపౌండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సానిటరీ విభాగం మరియు మెప్మా సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**ప్రతి మెప్మా సిబ్బందికి 10 మొక్కల లక్ష్యం**

ఈ సందర్భంగా కమిషనర్ పి. శ్రీనివాసు మాట్లాడుతూ.. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి మెప్మా సిబ్బందికి బాధ్యతగా 10 మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈ మొక్కలను తమ పరిధిలోని ఖాళీ స్థలాలలో నాటి, అవి వృక్షాలుగా మారే వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పచ్చని వాతావరణం వల్లనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**తడి, పొడి చెత్త వర్గీకరణపై అవగాహన**

పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంలో చెత్త నిర్వహణ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన వ్యర్థాలను వేరు వేరుగా ఉంచాలని సూచించారు. సానిటరీ సిబ్బంది ప్రతిరోజూ సేకరించే చెత్తను సులభంగా రీసైక్లింగ్ చేయడానికి ఈ వర్గీకరణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

**హోమ్ కంపోస్ట్‌తో మేలు**

ఇళ్లలో సేకరించిన తడి చెత్త (కూరగాయల వ్యర్థాలు, పండ్ల తొక్కలు, మిగిలిపోయిన ఆహారం) బయట పారేయకుండా, దాంతో ఇంట్లోనే 'హోమ్ కంపోస్ట్' ఎలా తయారు చేసుకోవాలో సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ విధంగా ఇంట్లోనే తయారు చేసుకున్న సేంద్రీయ ఎరువును మొక్కలకు ఉపయోగించడం ద్వారా మొక్కలు ఏపుగా పెరుగుతాయని, రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని పిలుపునిచ్చారు. ఈ వినూత్న కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా అధికారులు, ఆర్పీలు, పారిశుధ్య కార్మికులు మరియు మెప్మా సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దువ్వారపు రామారావుకు రాజ్యసభ సీటు కేటాయించాలి



**రజక సంఘం డిమాండ్**

**హోళగుంద, జూన్ 05, ప్రజా జ్యోతి న్యూస్ –** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రస్తుత ప్రభుత్వ అంచనాల కమిటీ సభ్యులు మరియు రజక జాతీయ ముద్దుబిడ్డ దువ్వారపు రామారావుకు రాజ్యసభ సీటు కేటాయించాలని రజక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సామాజిక వర్గాల సమతూకం, పార్టీకి ఆయన చేసిన సుదీర్ఘ సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం దక్కాలని రజక సంఘం నాయకులు గళం విప్పారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మహేష్,రామలింగ,ఉలిగన్న,మంగయ్య,నాగేంద్ర అరికెర వీరేష్ తదితరులు దువ్వారపు రామారావు సుదీర్ఘ కాలంగా రజక సామాజిక వర్గ అభ్యున్నతికి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రస్తుతం ఆయన జాతీయ ఉపాధ్యక్షుడిగా, అంచనాల కమిటీ సభ్యుడిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారని గుర్తుచేశారు. రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో ఆయనకు అవకాశం కల్పిస్తే రజక జాతి మొత్తానికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రజక సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందులో భాగంగానే దువ్వారపు రామారావును రాజ్యసభకు పంపాలని వారు ఈ సందర్భంగా ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వికలాంగ మహిళ దుర్మరణం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చేబ్రోలు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తుట్ట అనంత లక్ష్మి (40) అనే వికలాంగ మహిళ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం... చేబ్రోలు గ్రామానికి చెందిన (లేట్) రాయుడు యేసు బాబు కుమార్తె అనంత లక్ష్మికి, ప్రత్తిపాడు మండలం వేములపాలెం గ్రామానికి చెందిన మంగరాజుతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అనంత లక్ష్మి వికలాంగురాలు కావడంతో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెకు మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను అందజేసింది. శుక్రవారం (ది. 05-06-2026) ఆ వాహన రిజిస్ట్రేషన్ పనుల నిమిత్తం ఆమె కత్తిపూడి వెళ్లారు. పని ముగించుకుని తిరిగి చేబ్రోలులోని తన పుట్టింటికి ఎన్ హెచ్ -216 రహదారిపై వస్తుండగా, మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో చేబ్రోలు ఆదర్శ కాలేజీ దాటిన తర్వాత ఆమె ప్రయాణిస్తున్న బైక్ టైర్ ఒక్కసారిగా పేలిపోయింది .దీంతో వాహనం అదుపు తప్పి రోడ్డు మధ్యలో ఉన్న డైమండ్ డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె బైక్‌తో సహా రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర రక్తగాయమైంది. స్థానికులు వెంటనే ఆమెను అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై గొల్లప్రోలు ఏఎస్ఐ . నౌడ్ రామకృష్ణ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గొల్లప్రోలులో 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమం

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొల్లప్రోలు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిట్టా మధు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం లేదా గౌరవార్థం 'అమ్మ పేరుతో' ఒక మొక్క నాటాలని, కేవలం నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని కోరారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, కాలుష్య నియంత్రణతో పాటు సకాలంలో వర్షాలు కురవడానికి మొక్కలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీని యర్ నాయకుడు, పట్టణ ఇన్‌చార్జ్ బుర్రి మురళీధరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రి సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు, ఓబీసీ నాయకులు తంగెళ్ళ బాబు రావు, వియ్యపు రాములు, చీపూరి భాస్కరరావు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తహశీల్దారు కార్తీక్ ను ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు



**బ్రహ్మంగారి మఠం – ప్రజా జ్యోతి జూన్ 5** బ్రహ్మంగారిమఠం మండలానికి నూతన తహసిల్దారుగా బాధ్య తలు చేపట్టిన కార్తీక్ ను మండల తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు ముడ మాల పోలిరెడ్డి ,ఎస్ ఆర్ శ్రీని వాసుల రెడ్డి శాలువా ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత తహసిల్దార్ కార్తీక్ గతంలో బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ కార్యాలయంలోనే ఇన్చార్జి తహసీల్దారుగా పనిచేస్తుండగానే ప్రభుత్వం ఇదే కార్యాలయం నందు పర్మినెంట్ తాసిల్దారుగా బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా నాయకులు ఆయన కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ నరసింహారెడ్డి,ఆదిబోయి గురయ్య, జి వెంకటరామిరెడ్డి (చిన్న) మల్లె బాలకృష్ణ,రెడ్ల దిన్నె సురేంద్ర పాల్గొన్నారు.

# విహార యాత్రలో విషాదం.. మోతుగూడెంలో యువకుడు నీటిలో మునిగి మృతి



**మోతిగూడెం ప్రజాజ్యోతి జూన్ 05 :**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దారాలమ్మ తల్లి గుడి సమీపంలోని పిక్నిక్ పాయింట్ వద్ద శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నీటిలో స్నానం చేస్తున్న సమయంలో యువకుడు ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తాడికలపూడి గ్రామానికి చెందిన 10 మంది యువకులు విహార యాత్ర నిమిత్తం మరేడుమిల్లి, మోతుగూడెం జలపాతాలను సందర్శించేందుకు వచ్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో దారాలమ్మ తల్లి గుడి సమీపంలోని పిక్నిక్ పాయింట్ వద్ద నీటిలో స్నానం చేస్తుండగా వారిలో ఒకరైన వూసా అఖిల్ (24), ఫోటోగ్రాఫర్, ప్రమాదవశాత్తు లోతైన నీటిలోకి వెళ్లి మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే మోతుగూడెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నస్సిర్ హుసైన్ తెలిపారు. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**తాళ్లపూడి, జూన్ 5,ప్రజాజ్యోతి న్యూస్** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అని ఎమ్మెల్సీ సోము వీర్రాజుఅన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి మండలం అన్నదేవరపేట, వేగేశ్వరపురం గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు మాట్లాడుతూ చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ ను అందిస్తాయని చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి వస్తుందన్నారు. టిడిపి యువ నాయకులుఅల్లూరి విక్రమాదిత్య మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం గ్లోబల్ వార్మింగ్ సవాల్ ను ఎదుర్కోవాలంటే విస్తృతంగా మొక్కలు నాటడం ఒకటే మార్గమని ఆయన స్పష్టం చేశారు .మొక్కలు నాటడమే కాకుండా వాటిపై శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ అడవుల క్షీణిత వల్ల కాలానికి అనుగుణంగా రావలసిన వర్షాలు పడక పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి అని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై కలిసికట్టుగా సాగాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్, జనసేన నాయకులు చెవ్వూరి బంగార్రాజు, గోకవరపు జితేంద్ర రవి ,వెలుగుబంటి బాలకృష్ణ, చెవ్వూరి రాము,మల్లిపూడి రాజేష్, బట్టు రమేష్ , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి రెండేళ్ల పాలనపై వైసిపి నిరసన

**మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు**

**తాళ్లపూడి, జూన్ 5, ప్రజా జ్యోతి న్యూస్** చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాళ్లపూడిలో కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా తలారి మాట్లాడుతూచంద్రబాబు మాట ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చడని అబద్ధపు వాగ్దానాలు మోసాలకు ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రైతులను, విద్యార్థులను మోసపూరిత హామీలతో మోసం చేస్తూనే మహానాడు కార్యక్రమంలో గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జూన్ 12 వ తారీఖున పాఠశాలలు తెరచుకునే సమయానికి విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు బట్టలు అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. రెండేళ్ల కాలంలో ఒక్క హామీ నెరవేర్చలేదని, ఎన్నికల హామీలలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజాదనాన్ని లూటి చేసారని, హౌసింగ్, పెన్సన్స్, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాల నిండిన ప్రతీ స్త్రీకి నెలకు 1500 అని ఎన్నికల హామీలో ఊదరగొట్టిన కూటమి ఒక్కటి నెరవేర్చని ప్రభుత్వంగా చరిత్రకు ఎక్కిందని అన్నారు. నిత్యావసర ధరలు పెరిగి మధ్య తరగతి కుటుంబాలుకు అవరోదంగా మారిందని, ఆయిల్, డీజిల్ గ్యాస్, వంటి వాటి ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆయన దుయ్యాబట్టారు. అంతేకాకుండా నారా లోకేష్ బాబుకు రాష్ట్రంలో ఉన్న అన్ని పదవులు కావాలని ఆయనకు సంబంధించిన విద్యా శాఖలో డీఎస్సీ మార్పులు అలాగే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ మోసాలు ఆయనకు తెలియవా అని ప్రశ్నించారు. అతి త్వరలో ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగడతామని అన్నారు. అంతే కాకుండా ఈనెల 12 వ తారీఖున కొవ్వూరు వాటర్ ట్యాంక్ దగ్గర నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీకి నియోజకవర్గం వైకాపా నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ పత్రాలను బస్టాండ్ సమీపంలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మండల వైకాపా నాయకులతో కలిసి తగలబెట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసి బాబు, మండల కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వర రావు, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల మమత, కొమ్మిరెడ్డి పరుశరామారావు, గండి రాంబాబు,కవల నాగేశ్వరరావు,వల్లభ శెట్టి శ్రీను, వల్లభ శెట్టి చిన్ని, దాకే రాజు, పప్పొప్పుల నాని, ముళ్ళ పోసి బాబు, బట్టు సుబ్బారావు, ఉప్పులూరి సూరిబాబు, పెండెం పోసి బాబు, బంద్రెడ్డి సత్యనారాయణ, మండిగ గిరి, కొసన శివ, నామా ప్రకాశం, కంకిపాటి బాబురావు, కవల నాగేశ్వరరావు, నూతంగి సురేష్, జగన్, రాచర్ల నవీన్, జొన్నకూటి కుమార్ రాజా, శూల పోసియ్య తదితరులు పాల్గొన్నారు




# గొల్లప్రోలులో 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొల్లప్రోలు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిట్టా మధు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం లేదా గౌరవార్థం 'అమ్మ పేరుతో' ఒక మొక్క నాటాలని, కేవలం నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని కోరారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, కాలుష్య నియంత్రణతో పాటు సకాలంలో వర్షాలు కురవడానికి మొక్కలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు, పట్టణ ఇన్‌చార్జ్ బుర్రి మురళీధరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రి సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు, ఓబీసీ నాయకులు తంగెళ్ళ బాబురావు, వియ్యపు రాములు, చీపూరి భాస్కరరావు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంతీమాధవ స్వామి కోనేరు అభివృద్ధి పనులకు భూమిపూజ





**పిఠాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రూ.2.30 కోట్ల నిధుల మంజూరు**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయం ఎదుటనున్న కోనేరు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో రూ.2.30 కోట్ల నిధులు మంజూరైన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కార్యనిర్వాహణాధికారిణి బోడ్డేపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో కోనేరు వద్దా ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు శ్రీ తుమ్మల రామస్వామి బాబు , శ్రీ ఓదూరి కిషోర్ , హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ తుమ్మల రామస్వామి బాబు , మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన కుంతీమాధవ స్వామి కోనేరు అభివృద్ధికి నోచుకోవడం భక్తులందరికీ ఆనందదాయక విషయమని పేర్కొన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని, కుంతీమాధవ స్వామి ఆలయం మాత్రమే కాకుండా పిఠాపురంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలు, శైవ, వైష్ణవ క్షేత్రాలు మరియు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పిఠాపురాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతోందని అన్నారు. అనంతరం శంకుస్థాపన చేసిన కోనేరులో ప్రమిదలతో దీపాలు వదిలి కూటమి ఐక్యతతో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని సాంకేతంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు డాక్టర్ చిక్కల వరలక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ తోలేటి శిరీష,గంజి గోవిందరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయ కృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, హాస్పిటల్ డైరెక్టర్ బొజ్జ కుమార్, పిఠాపురం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నాగేశ్వరరావు, పిఠాపురం జనసేన నాయకులు చెల్లిపోయిన సతీష్, కొండేపూడి శివ, పల్నాటి మధుబాబు, వడ్డీ రాజశేఖర్, బాలిపల్లి అనిల్,ఆలయ అధికారులు,బీజేపీ నాయకులు గండి కొండలరావు,టీడీపీ నాయకులు వేద పండితులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుత్తేదారులు ముందుకు రాక... మద్దిలేటి స్వామి ఆలయ వేలం వాయిదా



**బేతంచర్ల, జూన్ 5(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్. రంగాపురం గ్రామ శివారులో ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి ఆలయంలో నిర్వహించాల్సిన బహిరంగ వేలం పాటలు వాయిదా పడ్డాయి. ఆలయంలో భక్తులు సమర్పించే తలనీలాలు, వస్త్రాల సేకరణ హక్కులతో పాటు శాశ్వత బొమ్మల అంగడి నిర్వహణ హక్కుల కోసం నిర్వహించిన వేలానికి గుత్తేదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ ఈఓ, ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు తెలిపారు. వేలం ప్రక్రియను తిరిగి నిర్వహించేందుకు త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. తదుపరి వేలం పాటల వివరాలను భక్తులు, కాంట్రాక్టర్లకు అధికారికంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన వివిధ హక్కుల నిర్వహణ కోసం ఆసక్తి గల గుత్తేదారులు తదుపరి ప్రకటనలను గమనించాలని అధికారులు సూచించారు.

# రిజర్వు ఫారెస్ట్ భూముల రక్షణపై కలెక్టర్ హెచ్చరిక

**22ఏ జాబితా నుంచి 47 పట్టా భూముల తొలగింపుకు ఆమోదం**

**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రిజర్వు ఫారెస్ట్ భూములు, మడ అడవులు ఆక్రమణలకు గురికాకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ. ఆదేశించారు. 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించే అంశంపై శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.నిజాంపట్నం, రేపల్లె ప్రాంతాల్లో విస్తరించి ఉన్న వన్యప్రాణుల సంరక్షణ ప్రాంతాలు జీవ వైవిధ్యానికి కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి జంతువులు, పక్షుల సహజ ఆవాసాలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించిందని, వాటి పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూముల్లో చెట్ల తొలగింపు విషయంలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, టేకు చెట్ల తొలగింపునకు అటవీశాఖ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఇక 22ఏ జాబితాలో నమోదైన పట్టా భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. చిన్నగంజాం, వేటపాలెం, చీరాల, పర్చూరు, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, చెరుకుపల్లి, నగరం, కొల్లూరు మండలాల నుంచి వచ్చిన 47 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వెబ్‌ల్యాండ్, ఈ-భూమి తదితర రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం సంబంధిత పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కమిటీ నిర్ణయించినట్లు వెల్లడించారు. సమావేశంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శేషగిరిరావు, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియ, లవన్న, శ్రీదేవి, వివిధ మండలాల తహసీల్దార్లు, డీటీలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు సైకిల్‌పై సందేశం

**- ప్రజా దర్బార్‌లో సమస్యల స్వీకరణ**



**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం వినూత్నంగా స్పందించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఆయన సైకిల్‌పై మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఆదర్శంగా నిలిచారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులు ముందుండి ఆచరణలో చూపినప్పుడే పర్యావరణ పరిరక్షణ ఉద్యమం మరింత బలపడుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. సమస్యలను ఓపికగా విన్న ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా చేసుకోవాలని, వాహనాల వినియోగాన్ని తగ్గించి సాధ్యమైనంత వరకు సైకిళ్లు, పర్యావరణహిత రవాణా మార్గాలను ప్రోత్సహించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా దర్బార్ ద్వారా అందిన ప్రతి అర్జీపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దాం

**- టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**
మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండలం కేసుదాసుపురం లో పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని , పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడటం అందరి సామాజిక బాధ్యత అని ,ప్రతీ కుటుంబం కనీసం ఒక్క మొక్కను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాడు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని ,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పే విధంగా ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి చలపతి , ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు , టిడిపి పార్టీ నాయకులు మల్లేష్ ,రాజు ,రామారావు ,కార్మికులు ,మెట్లు ,గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ సూచిస్తున్న "పచ్చని ఆంధ్రప్రదేశ్






**-- పరిశుభ్రమైన పిఠాపురం" లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పిలుపునిచ్చారు**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పిఠాపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పాల్గొన్న కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణంలో పిఠాపురం పురపాలక సంఘం కమిషనర్ కనకారావు, పాడా పీడీ శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణపై విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాడా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం పాడా కార్యాలయం నుంచి ఉప్పాడ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి, ఉప్పాడ సెంటర్‌లో మానవహారం చేపట్టి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్, పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు శ్రీ తుమ్మల రామస్వామి బాబు , శ్రీ ఓదూరి కిషోర్ , పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి, పరిశుభ్రత మరియు పచ్చదనంలో ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి సంపదను అందించేందుకు ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎప్పటినుంచో ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, స్వచ్ఛమైన గ్రామాలు మరియు పట్టణాల నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాల్లో ఒక సిద్ధాంత పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఉందని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మా అందరి ఆరాధ్య నాయకులు పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల్లో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఆయన మొదటి సంకల్పమని ఆ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని నియోజవర్గం మొత్తం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో పదివేల మొక్కలు నాటడానికి శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ రూపకల్పన చేయడం జరిగిందని త్వరలోనే దాన్ని అమల్లోకి తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి, పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల భవాని శంకర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ,సగర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలి అప్పారావు, పిఠాపురం ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ బోజ్జకుమార్, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తోలేటి శిరీష, జనసేన పార్టీ పిఠాపురం మండల అధ్యక్షులు వెన్న జగదీష్, గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు మామిడాల సూరిబాబు, గొల్లప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్, పిఠాపురం అర్బన్ టౌన్ బ్యాంక్ చైర్మన్ చెల్లుబోయిన నాగేశ్వరరావు, పిఠాపురం పట్టణ నాయకులు బొజ్జ లోవరాజు,చెల్లు బోయిన సతీష్,బాలిపల్లి రాంబాబు,జ్యోతుల సతీష్, పల్నాటి మధుబాబు,బస చిట్టిబాబు,వడ్డీ రాజశేఖర్, బీ.ఎన్ రాజు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దళితుల భూ సమస్యలు పరిష్కరించాలి

**ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి...**



**కళ్యాణదుర్గం రిపోర్టర్ జూన్ 5( ప్రజా జ్యోతి)** కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని దళితుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణ దుర్గం ఆర్డీఓ కార్యాలయంలో ఏవో టిఎం, చంద్ర శేఖర్ కు దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లా డుతూ.. ఎన్నో ఏళ్లగా దళితుల భూ సమస్యలు పరిష్కరించకపోవడంతో అనేక ఇబ్బం దులకు గురవుతున్నామన్నారు.కుందుర్పి మండలం కృష్ణాపురం గ్రామంలో ముచ్చర్లపల్లి ఆంజనేయులుకు సర్వే నం 64-2 రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారని పట్టా,పాస్ పుస్తకాలు, రెవిన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ కబ్జాదారులు దౌర్జన్యం చేస్తూ అడ్డుకోవడం అన్యాయ మన్నారు.బెళుగుప్ప మండలం రామసాగరం గ్రామంలో దశాబ్దాల కాలంగా దళిత నారాయ ణస్వామి సాగులో ఉన్న భూమిని ఇతరులు ఆన్ లైన్ నమోదు చేయించుకోవడం దారుణ మన్నారు.మరియు అటవీ శాఖ భూములును భూములు ఉన్నవారే దౌర్జన్యంగా ఆక్రమిం చుకోవడం జరుగుతోందని భూమిలేని నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీలకు మూడు ఎకరాలు చొప్పున భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి గ్రామంలోను స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు జేఏసీ చెలిమప్ప, కంబదూర్ మండల అధ్యక్షులు కురాకులపల్లిజేఏసీ గోపాల్,కుందుర్పి మండల అధ్యక్షులు జేఏసీ మారుతి, మరియు జేఏసీ నాయకులు చింతర్ల పల్లి మైలారి,శ్రీధర్, ఈరన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం






**ఎంపీడీవో రామచంద్రారెడ్డి**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 5** మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో రామచంద్రారెడ్డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు తదనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన తెలిపారు. అలాగే మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవడం అంతే ముఖ్యమని స్పష్టం చేశారు.అంతకుముందు ఆయన డి .అగ్రహారం గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో దిరసవంచ , టి. చౌదరివారిపల్లె సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో వెంట ఎంఈఓ పుల్లయ్య,పరిపాలన అధికారి నరసయ్య, ఉపాధి ఏపీవో హరికృష్ణ , పంచాయతీ కార్యద ర్శులు శ్రీనివాసుల రెడ్డి , జగదీశ్వర్ రెడ్డి, ఈసీ జగన్ తో సహా ఉపాధ్యాయులు, సచివా లయ, ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... ప్రజారోగ్యాన్ని కాపాడుదాం

- పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత
- మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దాం
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవరావు






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,విద్యార్థులు కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణం వరకు ర్యాలీ నిర్వహించారు. ్ర్యావరణ పరిరక్షణ ,ప్లాస్టిక్ నిషేధం ,మొక్కల పెంపకం ,నీటి సంరక్షణ వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ ప్రకృతి మనుగడకు పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమన్నారు. పెరుగుతున్న కాలుష్యం ,వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మొక్కలు నాటడం ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ,సహజ వనరులను రక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకో వచ్చునన్నారు. పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా తీసు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,అనకాపల్లి శ్రీనివాస రావు, దండా మురళీ ,ఈ. ఓ పొన్నాడ జనార్ధన ,ఏపియం రామ్మూర్తి మహిళా పోలీస్ మడ్డి లావణ్య ,ఏపీయం రామ్మూర్తి , హెల్త్ సిబ్బంది లక్ష్మీ నారాయణ ,పంచాయ తీ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది, కూటమి నాయకులు కార్య కర్తలు, అధి కారులు ప్ర జలు పాల్గొ న్నారు.

## పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

**తొట్టి గారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** పరిసరాలను శుభ్రంగా పెట్టుకుంటే, దోమలను నివారించవచ్చని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని తిరువెంగళపురంలో, శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది బ్యానర్ల చేత పట్టి, పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. దోమతెరలను వాడండి, ఆరోగ్యంగా ఉండండి, ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దు, వేల రూపాయలు పోగొట్టుకోవద్దు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంపూర్ణ ఆరోగ్యం పొందండి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిరోజు వైద్య సిబ్బంది లార్వా, ఫీవర్ పై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఎండలను తప్పించి బయట పనులను చూసుకొని రావాలన్నారు. అన్ని ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు ఆశాలు ,ప్రజలు పాల్గొన్నారు.

## పీహెచ్సీలను తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తొట్టిగారిపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు సందర్శించి ఆరోగ్య కేంద్రం లో జరుగు కార్యక్రమంలో అన్నీ కూడా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ హాస్పిటల్లో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా స్టాఫ్ అందరు సమయపాలన పాటించి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ నమోదు చేసి ప్రతి ఒక్కరికి అభ ఐడి క్రియేట్ చేసి సంక్రమణ అసంక్రమణకు సంబంధించిన సర్వే పక్కాగా జరిపి 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ చేయవలసినదిగా ఆదేశించారు హాస్పిటల్ కి వచ్చే ప్రజలను స్నేహపూర్వకంగా రిసీవ్ చేసుకుని వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లేష్ ఆర్ వి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ అర్పి ఎపిడమాలజిస్ట్ ఖాజా వైద్యులు శ్రీనివాసులు శరత్చంద్ర శశివర్ధన్ రెడ్డి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

**తొట్టి గారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** పరిసరాలను శుభ్రంగా పెట్టుకుంటే, దోమలను నివారించవచ్చని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని తిరువెంగళపురంలో, శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది బ్యానర్ల చేత పట్టి, పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. దోమతెరలను వాడండి, ఆరోగ్యంగా ఉండండి, ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దు, వేల రూపాయలు పోగొట్టుకోవద్దు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంపూర్ణ ఆరోగ్యం పొందండి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిరోజు వైద్య సిబ్బంది లార్వా, ఫీవర్ పై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఎండలను తప్పించి బయట పనులను చూసుకొని రావాలన్నారు. అన్ని ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు ఆశాలు ,ప్రజలు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,